# ప్రజా తపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

\- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 125 శుక్రవారం 30 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# తెలుగు రాష్ట్రాల కోసం తీవ్ర కసరత్తు

## 2024 కోసం మైక్రో మేనేజ్‌మెంట్ కోసం మెగా ప్లాన్


**న్యూఢిల్లీ :**

2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు రాబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ కోసం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. పార్టీ పని తీరును సరళీకృతం చేయడానికి బీజేపీ మొదటి సారిగా దేశాన్ని మూడు విభాగాలుగా విభజించింది. ఇందుకోసం బీజేపీ ఉత్తర ప్రాంతం, దక్షిణ ప్రాంతం, తూర్పు ప్రాంతాన్ని నిర్ణయించింది. జులై 6, 7, 8 తేదీల?లో దేశంలోని వివిధ ప్రాంతాల?లో పార్టీ నేతలతో బీజేపీ అధ్యక్షుడు జేపి నడ్డా సమావేశం కాబోతున్నారు. ఈక్రమంలోనే జులై 6వ తేదీన ఈస్ట్ రీజియన్, 7న నార్త్ రీజియన్, 8న సౌత్ రీజియన్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల, రాష్ట్ర ఇంఛార్జీలతోపాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరవుతారని బీజేపీ నాయకులు చెబుతున్నారు. జులై 6వ తేదీన గౌహతిలో ఈస్ట్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అసోం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల నుంచి పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తులు సమావేశంలో పాల్గొంటారు. జులై 7వ తేదీన ఢిల్లీలో ఉత్తర ప్రాంత సమావేశం జరగనుంది. ఇందులో జమ్మూ-కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, రాజస్థాన్, గుజరాత్, డామన్ దయ్యూ-దాదర్ నగర్ హవేలీ, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానాకు చెందిన బీజేపీ నేతలు పాల్గొంటారు. జులై 8వ తేదీన హైదరాబాద్‌లో సౌత్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ముంబై, గోవా, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ పార్టీల అధికారులతో చర్చలు జరుపుతారు. ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్ పర్యటన అనంతరం బుధవారం (జూన్ 28) రోజు ఆయన నివాసంలో బీజేపీ సమావేశం జరిగింది. ఈ భేటీలో 2023 చివరలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ ఆర్గనైజేషన్ లీడర్ బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. అయితే సంస్థలో పునర్వ్యవస్థీకరణకు సంబంధించి మేధోమథనం తర్వాత ప్రధాని మోదీతో ఈ సమావేశం జరిగిందని, ఇలాంటి పరిస్థితిలో పార్టీలో చాలా మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ నేతలు.. ఎక్కువగా ఈ ఐదు




రాష్ట్రాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నెలలో రెండు సార్లు ఈ రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు. హస్తినలో కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో బీజేపీ సీనియర్ నేతలు భేటీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై ఫోకస్ పెట్టారు. కొందరు కేంద్రమంత్రులను ఆయా రాష్ట్రాలకు అధ్యక్షులుగా చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీలోనూ అధ్యక్షులు

02



## బరాక్ ఒబామా ఓ ప్రైవేటు వ్యక్తి

### ఆయనకు శ్వేత సౌధంతో సమన్వయం లేదు

**అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ను అమెరికా ప్రభుత్వం**

**వాషింగ్టన్ జూన్ 29**

భారత దేశంలో మైనారిటీల రక్షణ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ను అమెరికా ప్రభుత్వం సున్నితంగా పక్కనబెట్టింది. ఆయన పట్ల సమున్నత గౌరవం ఉన్నప్పటికీ, ఆయన ఓ ప్రైవేటు వ్యక్తి అని, శ్వేత సౌధంతో ఆయనకు సమన్వయం లేదని తెలిపింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికా ప్రభుత్వ అతిథిగా సమున్నత గౌరవం పొందుతూ ఆ దేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ దంపతులు అత్యంత ఆత్మీయతతో మోదీని ఆహ్వానించి, గౌరవించారు. జూన్ 22న వైట్ హౌస్ సౌత్ లాన్‌లోకి బైడెన్ అత్యంత గౌరవ, మర్యాదలతో

02

## టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలు స్వాధీనం



### అమెరికా కోస్ట్ గార్డ్ వెల్లడి

**న్యూఢిల్లీ జూన్ 29**

ఉత్తర అట్లాంటిక్ సముద్రంలోని టైటానిక్ నౌక శిథిలాలను చూడటం కోసం ఔత్సాహికులను

02

## ఉగ్రలింక్ లలో కొత్త కోణం

**హైదరాబాద్, జూన్ 29,**

హైదరాబాద్‌లో ఉగ్రవాదుల లింకులు బయటపడటం కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో పలుచోట్ల దాడులు చేపట్టిన గుజరాత్ ఏటీఎస్ పోలీసులు.. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్న పలువురిని అరెస్ట్ చేయడం సంచలనం రేపుతోంది. హైదరాబాద్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడ్డారని, పలువురిని ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు ప్రయత్నించారనే వార్తలతో రాష్ట్ర పోలీసులు కూడా



02

## ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు గుర్తించాం

**అమరావతి:**

ఓటరు జాబితాలో అక్రమాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండి పోరాటం చేయాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు, తెదేపా అనుకూల ఓట్ల తొలగింపు అంశాలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఓటమి భయంతో వైకాపా ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడుతుందని, దానికోసం ఇప్పటి నుంచే కుట్రలు మొదలు పెట్టిందన్నారు. పార్టీ పరంగా జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్‌పై రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎలక్షన్ కమిటీ సభ్యులతో చంద్రబాబు



పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు ఉన్నట్టు గుర్తించామని నేతలు తెలిపారు. వీటిపై చర్యలు కోరుతూ అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా వివరాలను ప్రధాన

02

## వైసీపీ పాలనపై ప్రజా కోర్టులో టీడీపీ ఛార్జిషీట్

**అమరావతి జూన్ 29**

ఏపీలో వైసీపీ పాలనపై ప్రజా కోర్టులో ప్రధాన ప్రతిపక్షం టీడీపీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ప్రస్తుతం వైసీపీ నేతలు ఎక్కడ నోరుతెరిచినా.. తాము 2019 ఎన్నికలకు ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో 98 శాతం హామీలను అమలు చేశామని.. చెబుతున్నారు. ఇదే విషయాన్ని సీఎం జగన్ కూడా పదే పదే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రజాకోర్టులో ఛార్జిషీట్ విడుదల చేశారు. దీనిలో మొత్తం 39 పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 'ప్రకాసించని నవరత్నాలు- జగన్ రెడ్డి

02



# తెలుగు రాష్ట్రాల కోసం తీవ్ర కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

మారవచ్చనే ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలతో పాటు వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ రెడీ అవుతోంది. ఎన్నికలు జరగబోయే ఆయా రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేపట్టింది. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధికారిక నివాసం 7- లోక్ కళ్యాణ్ మార్గ్‌లో కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ సహా మరికొందరు ముఖ్యనేతలు పాల్గొన్నారు.ప్రధాని మోదీ నివాసంలో అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుతో పాటు కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపై చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రాల అధ్యక్షులుగా కేంద్ర మంత్రులను పంపాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. మరికొద్ది నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు తెలంగాణ, మిజోరం, బెంగాల్, ఒడిశా, ఏపీ రాష్ట్రాల నాయకత్వ మార్పుపై నేతలు చర్చించినట్లు సమాచారం.ఆయా రాష్ట్రాల్లో కేంద్రమంత్రులను పార్టీ అధ్యక్షులుగా పంపిస్తే, స్థానికంగా బలంగా ఉన్న ప్రత్యర్థిపార్టీకి ధీటైనా నేతలను రంగంలోకి దించినట్లు అవుతుందని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. మధ్యప్రదేశ్‌కి నరేంద్రసింగ్ తోమర్, ఒడిశాకు ధర్మేంద్ర ప్రధాన్, తెలంగాణకు కిషన్‌రెడ్డి, రాజస్థాన్‌కు గజేంద్రసింగ్ షేకావత్‌లను అధ్యక్షులుగా పంపించనున్నట్లు సమాచారం. ఏపీ, బెంగాల్, కర్నాటక నాయకత్వ మార్పుపై కూడా కసరత్తు జరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో అగ్రనేతల మధ్య లుకలుకలు, విభేదాలు, వర్గపోరుకు దారితీశాయని అధిష్ఠానం గ్రహించింది. బీజేపీలో కొత్తగా వచ్చి చేరిన నేతలు, మొదటి నుంచి పార్టీలో ఉన్న నేతలకు మధ్య అగాథం ఏర్పడిందని భావిస్తోంది. పాత-కొత్తనేతల మధ్య సమన్వయం సాధించగలిగే సత్తా, సీనియారిటీ కిషన్‌రెడ్డికి మాత్రమే ఉందని, కొత్తగా పార్టీలో చేరినవారికి పగ్గాలు అప్పగిస్తే పార్టీశ్రేణులు తీవ్ర నైరాశ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అధిష్ఠానం అంచనా వేసింది. ఈ క్రమంలో కిషన్‌రెడ్డికి ఇష్టంలేకపోయినా సరే, గురుతర బాధ్యతను ఆయనకు అప్పగిస్తూ రాష్ట్రానికి పంపించనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలను కిషన్‌రెడ్డి ఖండించినా..హైదరాబాద్ వెళ్లేందుకు కాన్వాయ్ సిద్ధం చేసుకొని ఆగిపోవడం, అదే సమయంలో ప్రధాని నివాసంలో కీలకసమావేశం జరడగం ఊహాగానాలకు ఊతమిస్తోంది. బీజేపీలో సంస్థాగత మార్పులు అత్యంత సహజమన్నారు ఈ పార్టీ నేత ప్రకాశ్‌రెడ్డిఇక ఏపీ బీజేపీలోనూ సంస్థాగత మార్పులు ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు మార్పు తథ్యమని..ఆ స్థానంలో కొత్త వ్యక్తికి బాధ్యతలు ఇవ్వవచ్చనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి కమలం పార్టీ తీసుకునే డెసిషన్ వచ్చే ఎన్నికల్లో ఏ మేరకు ఫలితాలను ఇస్తుందో చూడాలి.

# బరాక్ ఒబామా ఓ ప్రైవేటు వ్యక్తి

(మొదటిపేజీ తరువాయి)

మోదీని ఆహ్వానించారు. అదే రోజు బరాక్ ఒబామా ఓ టీవీ చానల్‌తో మాట్లాడుతూ, మెజారిటీ హిందూ ఇండియాలో ముస్లిం మైనారిటీల రక్షణ గురించి మోదీతో బైడెన్ మాట్లాడాలన్నారు. తాను మోదీతో మాట్లాడి ఉంటే, తన వాదనలో కొంత భాగం భారత దేశంలో మైనారిటీల హక్కుల గురించే ఉంటుందన్నారు. “దేశంలోని మైనారిటీల హక్కులను భారత దేశ ప్రధాన మంత్రి కాపాడకపోతే, భారత దేశం విడిపోయే అవకాశం బలంగా ఉంటుంది. ఈ విస్తృత అంతర్గత సంఘర్షణలు ‘ముస్లిం ఇండియా’, ‘హిందూ ఇండియా’ల ప్రయోజనాలకు విరుద్ధం” అని అన్నారు.

ఒబామా వ్యాఖ్యలు మన దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆయనను తీవ్రంగా విమర్శించారు. ముస్లింలు అధికంగా ఉన్న ఆరు దేశాలపై ఒబామా నేతృత్వంలోని అమెరికా బాంబులు కురిపించిందని నిర్మల సీతారామన్ గుర్తు చేశారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందిస్తూ, భారత దేశంలోనే చాలా మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని, అలాంటివారిపై అస్సాం పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు.

ఈ నేపథ్యంలో ఓ జాతీయ పత్రిక శ్వేత సౌధం సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను ఇంటర్వ్యూ చేసింది. ఆ అధికారి ఆ పత్రికకు తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీతో ప్రతి అంశాన్ని బైడెన్ ప్రస్తావించారు. అదేవిధంగా మోదీ కూడా బైడెన్‌తో ప్రతి అంశం గురించి మాట్లాడారు. అయితే ఈ సంభాషణ గౌరవప్రదంగా, హుందాగా జరిగింది.

ఒబామా కఠిన సందేశాన్ని పంపించడం, బైడెన్ ఇండియాను మచ్చిక చేసుకోవడంలో ‘మంచి పోలీసు-చెడ్డ పోలీసు’ విధానం ఉందనే ఊహాగానాల్లో నిజం ఉందా అని ఆ పత్రిక ప్రశ్నించినపుడు ఆ అధికారి స్పందిస్తూ, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పట్ల తమకు గొప్ప గౌరవం ఉందని, అయితే ఆయన ఓ ప్రైవేటు వ్యక్తి అని, ఆయన మాటలు తమతో సమన్వయంతో మాట్లాడినవి కాదని చెప్పారు. బైడెన్-మోదీ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ స్వభావాన్ని తాను వివరించలేనని చెప్పారు. అయితే ప్రతి అంశాన్నీ, ప్రతి సమస్యను వారు చర్చించారని చెప్పగలనని తెలిపారు. అత్యున్నత స్థాయి హుందాతనంతో ఈ పని చేయడం బైడెన్ శైలి అని తెలిపారు. సన్నిహిత భాగస్వామ్య స్ఫూర్తితో మాట్లాడటం, భాగస్వాములను గౌరవంగా చూడటం బైడెన్ శైలి అని చెప్పారు. ప్రధాని మోదీతో కూడా ఈ విధంగానే ఆయన వ్యవహరించారని భావిస్తున్నానన్నారు. చర్చించాలని కోరుకునే అంశాలు ప్రతి దేశానికి ఉంటాయన్నారు. సమస్యల గురించి నేరుగా మోదీతో బైడెన్ మాట్లాడటం కాదని, మోదీ కూడా కొన్ని అంశాలను లేవనెత్తాలని కోరుకుంటారని అన్నారు. సమస్యలను గౌరవప్రదంగా చర్చించడానికి వారి మధ్యగల గాఢమైన సత్సంబంధాలు అవకాశం కల్పించాయన్నారు. తాను చెప్పినదానిని ఎదుటివారు గౌరవభావంతో విన్నారనే విశ్వాసం కలిగేలా వారు మాట్లాడుకున్నారని చెప్పారు.

వాల్ స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ సబ్రినా సిద్ధికీ ప్రధాని మోదీని ప్రశ్నించిన తీరుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ వివాదం గురించి అడిగిన ప్రశ్నకు వైట్ హౌస్ అధికారి స్పందిస్తూ, పత్రికా స్వేచ్ఛ చాలా ముఖ్యమని తాము విశ్వసిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ వేధింపులకు తాము మద్దతిచ్చేది లేదన్నారు. ఆ రిపోర్టర్‌పై ఆన్‌లైన్ వేధింపులు తమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు.

# టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలు స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లిన టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాల నుంచి కొన్నిటిని స్వాధీనం చేసుకున్నట్లు అమెరికా కోస్ట్ గార్డ్ తెలిపింది. ఇవి మానవ అవశేషాలు అయి ఉండవచ్చునని తెలిపింది. వీటిని తిరిగి అమెరికాకు తీసుకొస్తున్నట్లు, వీటిని పరీక్షించి, విశ్లేషించనున్నట్లు వివరించింది. ఈ సబ్‌మెర్సిబుల్ గత వారం సముద్రంలో మునిగిపోవడంతో దీనిలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలు బుధవారం సెయింట్ జాన్స్, న్యూఫౌండ్‌ల్యాండ్, లాబ్రడార్ నౌకాశ్రయానికి చేరుకున్నాయి. సముద్ర గర్భం నుంచి సేకరించిన ఆధారాలను మానవ అవశేషాలుగా భావిస్తున్నట్లు అమెరికన్ కోస్ట్ గార్డ్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఈ కీలక సాక్ష్యాధారాలను సేకరించడంలో, భద్రపరచడంలో అంతర్జాతీయ సంస్థలు సమన్వయంతో కృషి చేసినందుకు కోస్ట్ గార్డ్ చీఫ్ కెప్టెన్ జేసన్ న్యూబౌర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ విషాదానికి కారణాలను తెలుసుకోవడం కోసం వివిధ దేశాలకు చెందిన సంస్థలు చేసే దర్యాప్తునకు ఈ సాక్ష్యాధారాలు ఉపయోగపడతాయని తెలిపారు. టైటాన్ విపత్తుకు కారణాలను అర్థం చేసుకోవడం కోసం ఇంకా చాలా కృషి చేయవలసి ఉందన్నారు.గత ఆదివారం నుంచి కనిపించకుండా పోయిన టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలను గుర్తించేందుకు కెనడాకు చెందిన నౌక హ్వారైజాన్ ఆర్కిటిక్ రిమోట్‌లీ ఆపరేటెడ్ వెహికిల్ తో కార్యకలాపాలను నిర్వహించింది. టైటానిక్ నౌక శిథిలాల వద్ద నిర్వహించిన ఈ ఆఫ్‌షోర్ కార్యకలాపాలు ముగిసినట్లు ఈ ఆర్‌ఓవీ యాజమాన్య కంపెనీ పెలాజిక్ రీసెర్చ్ సర్వీసెస్ బుధవారం ప్రకటించింది. అయితే అమెరికా, కెనడాలకు చెందిన ప్రభుత్వ సంస్థలు ఈ దర్యాప్తులో భాగస్వాములైనందువల్ల ఈ దర్యాప్తు గురించి మరిన్ని వివరాలను చెప్పలేమని ఈ కంపెనీ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.టైటాన్ సబ్‌మెర్సిబుల్ శకలాలు టైటానిక్ నౌక శిథిలాల నుంచి దాదాపు 1,600 అడుగుల దూరంలో, 12,500 అడుగుల లోతులో కనిపించినట్లు అమెరికన్ కోస్ట్ గార్డ్ వెల్లడించింది. జూన్ 18న టైటాన్ సబ్‌మెర్సిబుల్ ఎందుకు కుప్పకూలిపోయిందో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. దీనిలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు జూన్ 22న ప్రకటించిన సంగతి తెలిసిందే.

అత్యున్నత స్థాయి దర్యాప్తుటైటాన్ సబ్‌మెర్సిబుల్ కుప్పకూలిపోవడానికి కారణాలేమిటో తెలుసుకునేందుకు అమెరికా కోస్ట్ గార్డ్ ఓ దర్యాప్తు కమిటీ ను ఏర్పాటు చేసింది. కోస్ట్ గార్డ్ నిర్వహించే అత్యున్నత స్థాయి దర్యాప్తు ఇది. సముద్రంలోని అట్టడుగు ప్రాంతాల్లో ప్రయాణించే ప్రతి వాహనంలోనూ ఉండే పరికరాలన్నీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తాయని, అయితే ఆ డేటా అందుబాటులో ఉందా? అనేదే ప్రశ్న అని ఓ అధికారి తెలిపారు.

# ఉగ్రలింక్ లలో కొత్త కోణం

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తమయ్యారు. నిందితులను కస్టడీలోకి తీసుకుని పోలీస్ అధికారులు ప్రశ్నిస్తుండగా.. కొత్త విషయాలు బయటపడుతున్నాయి. తాజాగా ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ నెట్‌వర్క్ లింక్‌లో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది.ఉగ్రవాదులతో సంబంధాలు కలిగి ఉన్నారనే కారణంతో సూరత్‌కు చెందిన సబెర భాను, హైదరాబాద్‌కు చెందిన ఖదీజా అలియాస్ అబిదాను కొద్దిరోజుల క్రితం గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని ప్రశ్నించగా.. అనేక కొత్త విషయాలు బయటకొచ్చాయి. ఈ ఇద్దరు మహిళలు ఐఎస్ఐఎస్ విస్తరణ కోసం దేశవ్యాప్తంగా నెట్వర్క్ పెట్టుకున్నట్లు గుర్తించారు. వీరిద్దరు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నెట్వర్క్ ఏర్పాటు చేయడమే కాకుండా యూత్‌ను రాడికలైజ్ ఐఎస్ఐఎస్‌లో చేర్చుకున్నారని తేల్చారు. ఇప్పటికే అరెస్టయిన కొంతమంది ఉగ్రవాదులతో వీరికి లింకులు ఉన్నట్లు గుజరాత్ ఏటీఎస్ పోలీసులు గుర్తించారు.ఈ ఇద్దరి మహిళలతో ఇంకా ఎవరెవరు కాంటాక్ట్‌లో ఉన్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గుజరాత్, జమ్మూ కాశ్మీర్, యూపీ, తెలంగాణలలో ఐఎస్ఐఎస్ నెట్‌వర్క్‌ను ఇప్పటికే విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. సుబెర, అభిధాలుగుజరాత్‌లోని పోర్‌బందర్‌లో ఒక బోట్‌ను హైజాక్ చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు కూడా వెళ్లాలని ప్లాన్ చేసినట్లు చెప్పారు.గుజరాత్‌లో ఇప్పటికే అరెస్టు అయిన నలుగురు ఉగ్రవాదులతో కలిసి సుబెర, అభిధా ఉగ్ర దాడులకు ప్లాన్ చేసినట్లు విచారణలో బయటపడింది.

# పెంచికలపల్లి స్మశాన వాటికపై నిజ నిజాలకు బహిరంగ చర్చల కు రండి

**శ్రీశైలం**

నంద్యాల జిల్లా పాములపాడు మండలం మద్దూరు మజర గ్రామమైన పెంచికలపల్లి గ్రామంలో దళితుల స్మశాన వాటికను నేను ఆక్రమించుకోలేదని రామాపురం ఎల్లా గౌడ్ వారి కుటుంబ సభ్యులు పత్రికా ప్రకటనలకు దళిత సంఘాలు జాతీయ మాల మహానాడు ఎమ్మార్పీఎస్ నాయకులు బహిరంగ చర్చకు పిలవడం జరిగింది పూర్వం నుండి రాజుల పరిపాలన కాలంలో గ్రామానికి దళితులకు మరియు హిందువులకు 651.652. సర్వే నంబర్ భూమిలో స్మశానం కలదు అయితే స్మశాన వాటికల మధ్య ఎల్ల గౌడ్ అనే భూ యజమాని కలడు ఇతను ఎస్సీ స్మశాన వాటికల భూములను కబ్జా చేయడమే కాక తప్పుడు నివేదికను అధికారులకు ఇస్తూ తప్పుడు ఆరోపణలు దళితుల మరియు హిందువులపై ఆరోపణలు చేస్తూ విలేకరులపై పరువు నష్టం దాబా వేస్తూ స్మశాన వాటికపై వాస్తవాలు రాసిన విలేకరులపై సంఘములో ప్రతిరోజు ఏదో ఒక తప్పుడు ప్రకటనలు ఇస్తూ అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తానే నెగ్గాలని అనిపించుకోవాలని ప్రయత్నంలో సమాజంలో అలజడులు సృష్టిస్తున్నారు వీరికి కొంతమంది స్వార్థపరులు సమస్యను నీరు కార్చడానికి మద్దతు పలుకుతున్నారు ఈ సమస్యపై మండల రెవెన్యూ అధికారులకు తాసిల్దార్ గారికి పాములపాడు పోలీసు అధికారులకు ప్రజా సంఘాలకు తెలియజేయడం జరిగినది వారు కొంత సమయంలో సమస్యను పరిష్కరిస్తామన్నారు కానీ ఇంతలో ఇతను చేసిన తప్పు ఎక్కడ బయటపడుతుందోనని తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు కావున మా దళిత సంఘాల తరఫున భేరి మారెన్న అను నేను మరియు ప్రజా సంఘాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు అన్నీ కలిపి బహిరంగ చర్చకు రావాలని నిజ నిజాలు నిరూపించుకోవాలని కోరుచున్నాము

# ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు గుర్తించాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల అధికారికి అందజేశామని చంద్రబాబుకు నేతలు వివరించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, దొంగ ఓట్లు నమోదు చేయడం, తెదేపాకి అనుకూలం అని భావించే వారి ఓట్లను తొలగించడం, ఒక బూత్‌లో ఓట్లను మరో బూత్‌కు బదలాయించడం వంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తాము కోరామని చెప్పారు. వైకాపా దొంగ ఓట్లతో అక్రమాలకు పాల్పడుతూ.. ఆ బురదను తిరిగి తెదేపాకి అంటించే ప్రయత్నాలను గట్టిగా ఎండగట్టాలని చంద్రబాబు సూచించారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో ఓటరు వెరిఫికేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలను కూడా ఇందులో భాగస్వాములను చేయడం ద్వారా వైకాపా అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. అనర్హులకు ఓట్ల విషయంలో ఉద్దేశపూర్వకంగా తప్పులు చేసే ఏ అధికారినీ వదిలేది లేదని చంద్రబాబు నేతలతో అన్నారు.

# మేయర్ వర్సెస్ ఎమ్మెల్యే

**గుంటూరు, జూన్ 29:**

గుంటూరు నగరపాలక సంస్థ మేయర్, తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమమంటోంది. ఇద్దరూ అధికార వైసీపీ పార్టీకి చెందిన వారు అయినప్పటికి ఇద్దరి మధ్య ముఖాలు కూడా చూసుకోనంత శత్రుత్వం పెరిగిపోయింది. ప్రతిపక్ష శాసన సభ్యులు తమ పనులు జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన ఘటనలు చూశాం...కానీ అధికార పార్టీ ఎంఎల్ఏ తన నియోజకవర్గం లో వర్క్స్ జరగడం లేదటూ ఆందోళన వ్యక్తం చేయడమే కాకుండా దణ్ణం పెడతాను మా వర్క్స్ పూర్తి చేయండి ఆంటూ సాగిల పడిన ఘటన గుంటూరులో చోటు చేసుకుంది. ఈ అంశం వైరల్ కావడంతో హైకమాండ్ కూడా దృష్టి సారించింది. గుంటూరు తూర్పు ఎంఎల్ఏ ముస్తాఫా, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మధ్య కొంత గ్యాప్ ఉంది. .గుంటూరు కార్పోరేషన్ పరిధిలో మొత్తం మూడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు పూర్తిగా నగర పాలక సంస్థ పరిధిలోకి వస్తాయి. వైసీపీ పార్టీ అధికారంలో లేని సమయంలో ముస్తాఫా, కావటి మనోహర్ నాయుడు మధ్య సఖ్యత ఉండేది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగన కార్పొరేషన్ ఎన్నికలలో వైసీపీ విజయం సాధించింది. మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాలు ఈస్ట్, వెస్ట్ ప్రాంతాలకు కేటాయించారు. మొదటి రెండున్నర సంవత్సరాలు కావటి మనోహర నాయుడు...మరో రెండున్నర సంవత్సరాలు రమేష్ గాంధీకి కేటాయించారు. అనారోగ్యంతో రమేష్ గాంధి మరణించారు. మనోహర్ కు కేటాయించిన రెండున్నర ఏళ్ళ పదవీ కాలంపూర్తి అయింది. మేష్ గాంధీ చనిపోయాడు కనుక మనోహర్ నే మేయర్ గా కంటిన్యూ అవుతున్నారు. అప్పటి నుంచి ఈస్ట్ ఎంఎల్ఏ ముస్తాఫా కు మేయర్ మనోహర్ నాయుడికి మధ్య విభేధాలు పొడచూపాయి. మేయర్ ను మార్చే దిశగా ముస్తాఫా ప్రయత్నం ప్రారంభించారు..తన నియోజక వర్గ పరిధిలో ఉన్న కార్పొరేటర్లతో అసమ్మతి గళం వినిపించేందుకు సిద్ద మయ్యారు . 19 మంది కార్పొరేటర్లు సమావేశం అయి మేయర్ మనోహర్ కు వ్యతిరేకంగా గళం విప్పారు. వీరి వెనుక ఉండి నడిపించింది ఎంఎల్ఏ అని మేయర్ వర్గం అనుమానించింది. ఇద్దరిని పిలిచి హైకమాండ్ సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. అయితే మూడు రోజుల క్రితం జరిగిన కార్పొరేషన్ మీటింగ్ ను వేదికగా చేసుకొని చె ఎంఎల్ఏ ముస్తాఫా మరిన్ని ఆరోపణలు చేశారు. తన పరిధిలోని డివిజన్ లో అభివృద్ధి పనులు చేయడం లేదని ఒక రేంజ్ లో విరుచుకు పడ్డారు .తాను చేసిన పాపమేమిటని ప్రశ్నించారు...వార్డులలో తిరుగుతూంటే ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. .తమపరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు జరగక పోవడానికి కారణం ఏమిటో చెప్పాలని మేయర్ ను ప్రశ్నించారు..వరుసగా రెండు సార్లు ముస్తాఫా ఈస్ట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.. మూడవ సారి సీటు దక్కటం కష్టమన్నట్లు టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో వ్యతిరేకత పెరిగిందంటున్నారు. ఇది గమనించిన ముస్తాఫా ఇక తాను పోటీ చేయనని ఆ సీటు తన కుమార్తెకు ఇవ్వాలని సీయం వద్ద ప్రపోజల్ పెట్టారు. అయితే డిప్యూటీ మేయర్ సజీలా ఈస్ట్ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ముస్తాఫా కుమార్తె కంటే తను అన్ని విధాల ముందంజలో ఉన్నానని చెబుతున్నారు. జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు గమనిస్తున్న ముస్తాఫా మీడియాని ఎట్రాక్ట్ చేసి ప్రజలలో తన పేరు నలిగేలా నగర పాలక సంస్థ సమావేశాలను ఒక రేంజ్ లో వాడుకొనే ప్రయత్నం చేసారని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది.

# వైసీపీ పాలనపై ప్రజా కోర్టులో టీడీపీ ఛార్జిషీట్

(మొదటిపేజీ తరువాయి)

మోసపు లీలలు’ పేరుతో తెలుగుదేశం వాస్తవ పత్రాన్ని(ఛార్జ్షీట్) విడుదల చేసింది. నవరత్నాల పేరుతో జగన్ ఇచ్చిన హామీలు తొమ్మిదైతే.. వాటి కింద 40 హామీలు ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అయితే వీటిలో అమలు చేసిన హామీలు కేవలం 10 శాతం మాత్రమేనని ఆయన చెప్పారు. కానీ తమ మేనిఫెస్టోపై వైసీపీ అధినేత నుంచి నాయకుల వరకు తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మోసగిస్తున్నారని మండిపడ్డారు.

ఏమన్నారంటే..

+ రైతు భరోసా కింద రూ.13500 ఇస్తానని చెప్పి ఇచ్చింది రూ.7500

+ రైతు భరోసా కింద 12 హామీలు ఇస్తే ఒక్కటీ అమలు కాలేదు.

+ ఆరోగ్యశ్రీ కింద ఇచ్చిన 8 హామీల్లో 8 అమలుకాలేదు

+ ఫించన్ల పెంపు కింద ఇచ్చిన మూడు హామీల్లో రెండు అమలుకాలేదు

+ అమ్మఒడి కింద ఇచ్చిన రెండు హామీల్లో రెండూ అమలు కాలేదు

+ పేదలందరికీ ఇళ్లు పేరిట ఇచ్చిన ఐదు హామీల్లో ఒక్కటీ అమలు కాలేదు

+ ఫీజుల రీయింబర్స్మెంట్ కింద ఇచ్చిన రెండు హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు

+ జలయజ్ఞం కింద ఇచ్చిన మూడు హామీలకు మూడూ పెండింగ్లోనే ఉన్నాయి

+మద్యనిషేధం హామీకాకెకెత్తుకుపోయింది+ ఆసరా చేయూతల కింద ఇచ్చిన నాలుగు హామీల్లో నాలుగు పెండింగ్లోనే ఉన్నాయన్నారు.

# రంగు రాళ్ల మాఫియా

**గుంటూరు :**

భూమిలో లభ్యమయ్యే అమ్మూల్యమైన సంపదల్లో ఒకటి రంగురాళ్లు. అదృష్టం బాగుంది ఒక్క చిన్న రాయి దొరికినా చాలు రాత్రికి రాత్రే లక్షాధికారులయిపోవచ్చు అని భావిస్తారు. ఈ నేపథ్యంలో తొలకరి జల్లు పడితే చాలు రంగు రాళ్లను దక్కించుకునేందుకు సామాన్యుల నుంచి మాఫియా వరకూ అనేకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే తాజాగా సహజ సంపదను, అటవీ సంపదను దోచుకునే ఓ ముఠా రంగురాళ్ళపై కన్నేసింది.. తమ దోపిడికి అడ్డువచ్చిన అటవీ శాఖ సిబ్బందిపై సైతం దాడులకు తెగబడింది. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శంకరాపురంలో రంగురాళ్ల మాఫియా రెచ్చిపోయింది. అటవీ సంపదను దోచుకోవడానికి తెగబడింది.. అందుకు అడ్డువచ్చిన అటవీ అధికారులపై దాడులకు సైతం పాల్పడింది. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ అటవీ అధికారిని ఆటోతో ఢీకొట్టే ప్రయత్నం చేసింది. అంతేకాదు.. పరిసర గ్రామాల ప్రజలను పోగేసి అటవీ అధికారులపైకి దాడి చేయడానికి ఉసిగొలిపే ప్రయత్నం చేయడంతో అటవీ అధికారులు.. పోలీసులను ఆశ్రయించారు. తమకు రక్షణ కల్పించాలంటూ పోలీస్?స్టేషన్ తలుపులు తట్టారు. రంగురాళ్ల అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు పారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి వెళ్లగా.. వారిపై రంగురాళ్ల గ్యాంగ్ దాడికి తెగబడ్డారు. ఆటో ఎక్కించే ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దాచేపల్లి పోలీస్? స్టేషన్‌లో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మురళీ ఫిర్యాదు చేసినట్లు పారెస్ట్ అధికారులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడికి తెగబడిన వారిని గుర్తించి వారిపై చర్యలు చేపడతామన్నారు

# నాలుగేళ్లలో నరకం పేరుతో ప్రచారం

**నెల్లూరు, :**

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'నాలుగేళ్ల నరకం'ప్రచార కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్లు వెలిశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొంటూ గణాంకాలతో సహా పోస్టర్లపై ముద్రించారు. ప్రధానంగా గుంటూరు, విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఒంగోలు రైల్వేస్టేషన్ వంటి కీలక ప్రాంతాలలో పోస్టర్లు అంటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాల రేట్లు, వెనుకబడిన వర్గాలు, మహిళలపై దాడులు, ఎయిడెడ్ పాఠశాలల మూసివేత, పీజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల తొలగింపు, రైతు ఆత్మహత్యలు, ఆగిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు, ఓఔఅ కంపెనీల తరలింపు, నిరుద్యోగం వంటి కొన్ని ప్రధాన అంశాలు పోస్టర్‌లపై హైలైట్ చేశారు.రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు పెరిగిపోయాయి. మహిళలపై దాడుల సంఖ్య 2020లో 7,039 ఉండగా 2021లో 10,373 నుండి 2022 నాటికి 11,895కి పెరిగింది. మహిళలకు మరింత రక్షణ కల్పించాల్సిన 'దిశా' చట్టం , ఇప్పటికీ అమలు కాలేదు. 2023 ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 77 శాతంగా నమోదైంది. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అంతకుముందు టీడీపీ హయాంలో ఉత్తీర్ణత శాతం ఎప్పుడూ 90శాతం కిందకు పడిపోయిన దాఖలాలు లేవు. పీజీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్‌లను రద్దు చేసింది.దీంతో పీజీ విద్యార్థులు ప్రైవేట్ కాలేజీల్లో చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు కూడా పెంచకపోవడంతో మరింత ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉంది. గడిచిన నాలుగేళ్లలో 3 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పక్క రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ ఖరీదు 15,000 రూపాయలు కాగా, రాష్ట్రంలో అది 36,000 రూపాయలుగా ఉంది. ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై తక్కువ పెట్టుబడి,పెరిగిన నిరుద్యోగం ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో పదకొండు వైద్య కళాశాలలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఈ కాలేజీలకు సూపరింటెండెంట్లు కూడా లేరు. ప్రభుత్వ వేధింపుల వల్ల 53 పరిశ్రమలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయి. కనీసం 0.5% విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రాలేదు. చిత్తూరు డెయిరీ ఆస్తులను 99 ఏళ్లకుగాను అమూల్ సంస్థకు అప్పగించారు. గడిచిన నాలుగేళ్లలో ఉద్యోగాల క్యాలెండర్ ఎక్కడ వేసిన గొంగిలి అక్కడే అన్నట్లుగా ఉంది. ఒక్క డీఎస్సీ పరీక్ష కూడా జరగలేదు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత యువతలో నిరుద్యోగిత రేటు 35.1 శాతంగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందని చెబుతూ పోస్టర్ల ద్వారా సామజిక మాధ్యమాల్లో చర్చను తీసుకొచ్చారు. రానున్న రోజుల్లో నాలుగేళ్ల నరకం అనే ఈ క్యాంపెయిన్‌ను మరింత విస్తృతం చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టనున్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రజలు ఈ ర్యాలీల్లో పాల్గొనడంతో పాటు సోషల్ మీడియా క్యాంపెయిన్‌లో కూడా భాగస్వాములు కావాలని టీడీపీ పిలుపునిచ్చింది.

## తెలంగాణ బీజేపీ నాయకత్వానికి ట్రీట్‌మెంట్ అవసరం

**ఆ పార్టీ నేత జితేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ జూన్ 29**

తెలంగాణ బీజేపీ నాయకత్వంపై ఇప్పటికే చాలా మంది నేతలు తీవ్ర అసంతృప్తితో లోలోపల రగిలిపోతున్నారు. తెలంగాణ బీజేపీ నాయకత్వానికి ట్రీట్‌మెంట్ అవసరమంటూ ఆ పార్టీ నేత జితేందర్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్నే రేపారు. ఓ చిన్న వీడియో ద్వారా తెలంగాణ నాయకత్వంపై జితేందర్‌రెడ్డి తన అసంతృప్తినంతా వెళ్లగక్కారు. అసలు ఆ వీడియోలో ఏముందంటే.. ఓ వ్యక్తి దున్నపోతును ట్రాలీలో ఎక్కించడానికి ట్రై చేస్తుంటాడు. అది ఎక్కకుంటే వాటి సీటుపై ఒక్క తన్ను తంతాడు. వెంటనే అది ట్రాలీ ఎక్కుతుంది. సేమ్ టు సేమ్ ట్రీట్‌మెంట్ తెలంగాణ బీజేపీ నాయకత్వానికి కూడా అవసరమని జితేందర్ రెడ్డి ఒక పోస్ట్ పెట్టారు. ఈ ట్వీట్‌ను అమిత్ షా, బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ లాంటి అగ్రనేతలకు ట్యాగ్ చేశారు. అయితే జితేందర్ రెడ్డి కాసేపటికే ఆ పోస్టును డిలీట్ చేశారు. తెలంగాణలో బీజేపీ నాయకత్వం పని తీరు ఏమాత్రం బాగోలేదని ఆయన చెప్పకనే చెప్పారు. అలాగే తెలంగాణ బీజేపీ నాయకత్వంపై జితేందర్ రెడ్డి ఎంత అసహనంతో ఉన్నారనేది ఈ ట్వీట్‌ను చూస్తే అర్థమవుతోంది. మరోవైపు బీజేపీపై బహిరంగంగా జితేందర్ రెడ్డి ఇంత అసంతృప్తిని వెళ్లగక్కారంటే.. ఆయనేమైనా పార్టీ మారుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఫోక్ సింగర్ సాయిచంద్ మృతి





**హైదరాబాద్ :**

తెలంగాణ ఫోక్ సింగర్ సాయిచంద్ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఫోక్ సింగరంగా చాలా ఫేమస్. ప్రస్తుతం ఆయన తెలంగాణ గిడ్డంగుల ఛైర్మన్‌గా ఉన్నారు. నిన్న రాత్రి నాగర్‌కర్నూలులో ఫ్యామిలీతో ఉన్నారు. ఫ్యామిలీతో కలిసి కారుకొండలోని తన ఫామ్‌లో హౌస్‌లో గడిపారు. ఆ టైంలోనే సాయిచంద్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన్ని నాగర్‌కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు ఫ్యామిలీ మెంబర్. అక్కడ పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స హైదరాబాద్ తరలించాలన్న వైద్యుల సలహాతో కేర్‌లో చేర్పించారు. ఆయన్ని బతికించడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. రాత్రి మృతి చెందినట్టు కేర్ వైద్యులు ప్రకటించారు. సాయిచంద్ మృతి సంగతి తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శిస్తున్నారు. ఆసుపత్రిలో ఆయన్ని చూసేందుకు వచ్చిన మంత్రి హరీష్ కంటతడి పెట్టారు. ఇది చూసిన పార్టీ శ్రేణులు కూడా బోరున విలపించారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తీవ్రగ్ర్భ్బాంతి వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణం పట్ల సీఎం సంతాపాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ట్విట్టర్ ద్వారా తెలియజేసింది. "చిన్న వయస్సులో సాయిచంద్ మరణం తనను తీవ్రంగా కలచివేసిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయింద న్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రతిభను సొంతం చేసుకున్న బిడ్డ సాయిచంద్ అన్నారు. మరింత ఉన్నతస్థాయికి ఎదిగే దశలో అకాల మరణం ఎంతో బాధాకరం" అని సీఎం విచారం వ్యక్తం చేశారు.రాష్ట్ర సాధనలో సాగిన సాంస్కృతిక ఉద్యమంలో సాయిచంద్ పాత్ర అజరామరంగా నిలుస్తుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో సాయిచంద్ పాడిన పాటలను చేసిన సాంస్కృతిక ఉద్యమాన్ని సీఎం స్మరించుకున్నారు. సాయిచంద్ లేకుండా తన సభలు సాగేవి కావని సీఎం గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలం నుంచి నేటి వరకు తన ఆట పాటలను నిరంతరాయంగా కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు. తన ఆట పాటతో ప్రజలలో నాడు ఉద్యమ స్ఫూర్తిని నేడు అభివృద్ధి చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ బిడ్డని కోల్పోవడం తీరని లోటన్నారు సీఎం. శోకతప్త హృదయులైన సాయిచంద్ కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే శక్తినివ్వాలని భగవంతున్ని ప్రార్థించారు సీఎం కేసీఆర్. వారి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. వారి కుటుంబ సభ్యలకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, తెలంగాణ ఉద్యమ కారుడు,గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం తీవ్రంగా కలిచి వేసిందన్నారు మంత్రి ప్రశాంత్ రెడ్డి. తనకు వ్యక్తిగతంగా ఎంతో బాధను కలిగిస్తోందని ప్రకటించారు. ఎప్పుడు ఎదురైనా ఆప్యాయంగా బాల్కొండ బంగారు కొండ మా ప్రశాంత్ అన్న అని పిలిచే తమ్ముడు ఇక లేడంటే నమ్మలేక పోతున్న. తన ఆట,పాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప స్ఫూర్తివంతమైన పాత్ర పోషించారు. సమాజానికే ఆదర్శంగా నిలిచిన సోదరుడు సాయి చంద్ భౌతికంగా దూరమైనా, గాత్రంతో సజీవంగా ఉంటారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. అని ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుటూ వారికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సానుభూతి తెలిపారు.

## ప్రజలంతా మార్పును కోరుతున్నారు

**తిరుమల జూన్ 29**



తిరుమల శ్రీవారిని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. దర్శనానంతరం పొన్నం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ... రైతాంగం, వ్యవసాయం బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. వర్షం బాగా పడి తొందరగా వ్యవసాయ పనులు ప్రారంభించే విధంగా ఆశీర్వాదించాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎటువంటి హామీలు నేరవేర్చలేదని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలంతా మార్పును కోరుతున్నారని తెలిపారు. దేశంలో, తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలోని ప్రజలు మార్పు కోరుకుంటే.. ఇక్కడ కూడా మార్పులు జరిగే అవకాశం ఉందన్నారు. అనేక హామీలను తెలంగాణ ప్రభుత్వం నేరవేర్చలేని పక్షంలో ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుతో ప్రజల్లో మరింత ఊపు వచ్చింద న్నారు. దేశంలో అన్ని పార్టీలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నరేంద్ర మోదీని గద్దె దించాలని భావిస్తున్నారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## త్యాగంతోనే జన్మకు స్వార్ధకత

**ముస్లిం మత పెద్దల ప్రవచనం**

**జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలు**

**ఈద్గా మైదానాలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు**

**జగిత్యాల**

మానవజన్మ ఎత్తిన వారు ప్రతి ఒక్కరు తమకు లభించిన దాంట్లో ఇతరులకు ఎంతో కొంత త్యాగం చేయడంతోనే జన్మకు స్వార్ధ కథ లభిస్తుందని ముస్లిం మత పెద్దలు ప్రవచనం ఇచ్చారు.. ముస్లిం సోదరులు పండుగలు విశిష్టమైన బక్రీద్ పండుగ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది ..జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ పట్టణాలతో పాటు వివిధ మండలలోని అన్ని ఈద్గా మైదానాలు, మసీదులలో గురువారం ఉదయం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ త్యాగం యొక్క విశిష్టతను తెలియజేస్తుందని, ప్రతి ఒక్కరూ స్వార్థం తగ్గించుకొని ఇతరులకు సహాయపడేలా ఉండాలని పిలుపునిచ్చారు.. బక్రీద్ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. విశేష సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు పరస్పరం ఆలింగాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. వృద్ధులకు, పెద్దవారికి దానాలు చేశారు.. పలువురు ప్రముఖులు పార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ముస్లింలు తన విందు, వంటకాలను హిందూ సోదరులకు అందించి పరమత సహనం చాటుకున్నారు..త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలుజగిత్యాల, ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్‌త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలు అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు..గురువారంజగిత్యాల పట్టణంలో పురాతనమైన ఖిల్లా వద్ద ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ అల్ అధా (బక్రీద్) పండుగ శుభాకాంక్షలను తెలిపారు.. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారన్నారు.. భక్తి భావం, విశ్వాసం, కరుణ ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో పట్టణ ప్రజలు జరుపుకున్నారు.. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభిలాషించారు..వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్,మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

**పరీక్ష సమయానికి 15 ని. ముందే మేయిన్ గేట్ క్లోజ్**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**జగిత్యాల**



జూలై -1న ఉదయం 10 గంటల నుండి 12-30 గంటల వరకు , మధ్యాహ్నం 2-30 నుంచి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8 గంటల నుండి 9-45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2-15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని, పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే మెయిన్ గేట్ మూసి వేయడం జరుగుతుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్ వంటివి,అనుమతి లేనివి తీసుకొని రావద్దని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకరావాలని, మహిళలు విలువైన ఆభరణాలు ధరించి పరీక్ష హాలుకు రావద్దని సూచించారు. ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు.జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలలో 21,937 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్ పై ఫోటో, సంతకం పరిశీలన చేసుకోవాలని, హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి చే ధృవీకరించిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు తీసుకొని రావాలని, లేనిపక్షంలో పరీక్ష రాయడానికి అనుమతించబోరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్. షిట్ పై సూచనలు చదవాలని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నా పత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో ఏమైనా ప్రింటింగ్ సరిగా లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్ లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగించడం జరుగుతుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ హెచ్చరిక బెల్ మోగుతుందని , దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షిట్ పై వైటనర్, ఎరైజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షిట్ చెల్లదని, పరీక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు తమ ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ అప్పజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలి ముద్ర ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

## మింట్ కాంపౌండ్ లో మిస్ ఫైర్

### ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ రామయ్య (49)మృతి

**హైదరాబాద్**



హైదరాబాద్ మింట్ కాంపౌండ్ లో విషాదం జరిగింది. ఎస్పిఎఫ్ కానిస్టేబుల్ రామయ్య గన్ మిస్ ఫైర్ లో మృతి చెందాడు. మృతుడు ని ప్రింటింగ్ ప్రెస్ లో సుమారు నాలుగున్నరా సంవత్సరాలుగా సెక్యూరిటీ గార్డ్ గా వున్నాడు. ఉదయం తుపాకిని శుభ్రం చేస్తుండగా ఫైర్ అయినట్లుగా అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలైన రామయ్యను కేర్ ఆసుపత్రికి చేర్చారు. రామయ్య మృతిచెందడంతో పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రామంతాపూర్ లో నివాసం ఉంటున్న రామయ్య స్వస్థలం మంచిర్యాల.

## రాష్ట్ర విద్యావిధానంలో వినూత్న మార్పులు

**కొవ్వూరు**

రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో 6,392.94 కోట్లు జమ చేయడం జరిగిందని, చదువులే పిల్లల కు మనం ఇవ్వగలిగే ఆస్తి నమ్మిన వ్యక్తి జగన్ మామ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నా రు.పార్వతీపురం మన్యం జిల్లా కురు పాం లో నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాలుగో ఏడాది జగనన్న అమ్మ ఒడి 2022-23 విద్యా సంవత్సరానికి సంబందించి వారి ఖాతాల్లో జమ చేశారు.ఈ సంద ర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మన రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదనే ఏకైక లక్ష్యం విద్య విధానంలో జగనన్న విన్నూత్న మార్పులు తీసుకుని రావడం జరిగిందన్నారు. తల్లితండ్రుల ఆశయలకు ఆలోచనలకు ఒక మేనమామగా పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో నాడు నేడు పనులు, అమ్మఒడి, గోరుముద్ద, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్య వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు.

## విశాఖలో మరో కిడ్నాప్ కలకలం

**విశాఖపట్నం**

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ ఉదాంతం ముగిసి నెల కూడా కాకముందే మరో కుటుంబం కిడ్నాప్ జరిగింది. శ్రీనివాస్ అనే విశాఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, అతని భార్య లక్ష్మిని బుధవారం సాయంత్రం కొందరు దుండగులు కిడ్నాప్ చేశారు. అయితే వీరిద్దరిని బలవంతంగా విజయవాడకు తరలించాలనుకున్న దుండగులు.. మార్గమధ్యంలోనే మనసు మార్చుకుని రియల్టర్ భార్య లక్ష్మిను దించేశారు. అందిందే అవకాశం అనుకున్న ఆమె వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది.శ్రీనివాస్ భార్య లక్ష్మి తెలిపిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన కాకినాడ పోలీసులు.. కిడ్నాపర్లను అన్నవరం వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విశాఖ నాల్గో టౌన్ పోలీస్ స్టేషన్కి తరలించారు. శ్రీనివాస్ దంపతులను కిడ్నాప్ చేయడానికి కారణాలపై పోలీసులు ఆరా దీస్తున్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష

**గూడూరు**

ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా పనిచేయాలని డ్వామా పిడి సివి శ్రీనివాస ప్రసాద్ సూచించారు .స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ లో భాగంగా ఆయన పలు శాఖలో జరిగిన పనుల పై సమీక్ష నిర్వహించారు .

ఈ సందర్భంగా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో గతంలో చోటు చేసుకున్న లోపాలను సమీక్షించడం జరిగిందన్నారు . చిన్నపాటి లోపాలు తమ దృష్టికి వచ్చాయని , సుమారు లక్షల 50 వేల రూపాయల వరకు రికవరీ చేయడం జరిగిందని ఆ లోపాలను సరిదిద్దుకునేలా సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు . మండలంలో నిర్దేశించిన లక్ష్యంలోకనీసం 60 శాతం పనులు కూడా జరగడంలేదని ఆయన తెలిపారు . భవిష్యత్తులో పథకం అమలులో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సోషల్ ఆడిట్ కార్యక్రమంలో జడ్పిటిసి యామిని, ఎస్ఆర్పి అవులయ్య, వేణుగోపాల్, ఏవో మురళి, ఏపీవో గిరిబాబు, సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేడుకగా చతుర్వేద హవనం

**తిరుపతి**

టిటిడి పరిపాలనా భవనం మైదానంలో వేడుకగా చతుర్వేద హవనం జరిగింది. టిటిడి అధ్వర్యంలో తొలిసారిగా చతుర్వేద కార్యక్రమం ఏర్పాటు చేసారు. లోక కల్యాణార్థం జూన్ 29 నుండి జులై 5 తేదీ వరకు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 8 గంటలకు కలశ స్థాపన, కలశ ఆవాహనతో కార్యక్రమం ప్రారంభమయిది. 32 మంది రుత్వికుల చేత నాలుగు వేదాల్లోని మంత్రాలు పఠిస్తూ హవనం కార్యక్రమం నిర్వహణ జరిగింది. కార్యక్రమంలో టిటిడి ఇవో ఎవి ధర్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈవో మాట్లాడుతూ లోక కల్యాణార్థం ఈ చతుర్వేద హవనం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రపంచంలోని సకల జీవరాశులకు అనందంగా అనందంగా ఆరోగ్యంగా ఉండాలనే ఈ యాగం చేస్తున్నాం. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరు పాల్గొనాలని కోరారు.

# ఎస్వీ యూనివర్శిటీలో క్షుద్ర పూజలు

**తిరుపతి :**

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో క్షుద్రపూజల వ్యవహారం కలకలం రేపుతోంది. విరూపాక్ష సినిమా తరహాలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. గత రెండు రోజుల క్రితం ఎస్వీ యూనివర్సిటీ లైబ్రరీ భవనానికి కొంత దూరంలో ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో క్షుద్ర పూజలు జరిగాయి. ఈ పూజలకు ముగ్గు, బొగ్గు పొడి, ఉప్పుతో పుర్రె గుర్తుతో ముగ్గులు వేసి కోడి గుడ్లు, రక్తంతో పూజలు చేశారు. గత కొద్ది రోజులుగా యూనివర్శిటీ ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అంతే కాకుండా రాత్రి సమయాల్లో యూనివర్శిటీ ప్రాంతాల్లో మద్యం సేవించి, వ్యర్థాలను చెల్లాచెదురుగా పడేసి వెళ్తున్నారు. ఎందరో మేధావుల విద్యను అభ్యసించిన ఎస్వీ యూనివర్శిటీలో.. సుదూర ప్రాంతాల నుండి ఎంతో మంది పేద విద్యార్థులు ఇక్కడకు వచ్చి విద్యను అభ్యసిస్తుంటారు. హాస్టల్లలో ఉంటూనే చదువుకుంటారు. ఎక్కువ మంది విద్యార్థులు పగలు చెట్ల క్రింద చదువుకుంటూ ఉంటే, మరికొందరు లైబ్రరీకి వెళ్తుంటారు. ఇలా తరచూ లైబ్రరీకి, మెయిన్ బిల్డింగ్, క్యాంటీన్ వద్దకు విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయితే రాత్రి సమయాల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు యూనివర్శిటీ ప్రాంగణంలోకి ప్రవేశించి రాత్రి సమయాల్లో క్షుద్ర పూజలకు, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతూ ఉండడంతో అధ్యాపకులు, విద్యార్థులు భయాందోళనకు గురి అవుతున్నారు. దీనిపై ఎస్వీ యూనివర్శిటీ విద్యార్థుల సంఘం నాయకులు స్పందిస్తూ.. క్షుద్రపూజలు ఎవరూ చెస్తున్నారో, ఎందుకు యూనివర్శిటీనే ఎంచుకున్నారో అర్థం కావడం లేదని అంటున్నారు. నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగించే నాలుగు రోడ్ల కూడలి వద్దనే క్షుద్ర పూజలు చేస్తున్నారని, ముఖ్యంగా యూనివర్శిటీ ఆవరణంలో సీసీ కెమెరాలు లేకపోవడంతోనే గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి ఇష్టం వచ్చినట్లుగా చేస్తున్నారని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు అడ్డాగా యూనివర్సిటీని మార్చుకుంటూ.. మద్యం సేవించడం వంటివి చేస్తున్నారని తెలిపారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా లేకపోవడం వంటి కారణాల వల్లే తరచూ ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఎస్వీ యూనివర్శిటీ ఉన్నతాధికారుల దృష్టికి క్షుద్ర పూజల వ్యవహారాన్ని విద్యార్థులు తీసుకు వెళ్లారని చెప్పారు. కానీ ఇంకా ఉన్నతాధికారులు స్పందించలేదని.. వెంటనే స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ గార్డుల సంఖ్యను పెంచాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఎస్వీ యూనివర్శిటీ ఉన్నతాధికారులు పట్టించుకోక పోతే విద్యార్థులతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు.

# అటు విమర్శలు.. ఇటు సహకారం

**విశాఖపట్టణం:**

ఓ ఆరునెలల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం వచ్చారు. అప్పుడు జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ద్వంద్వంగా ఓ మాట చెప్పారు. 'మాకు రాష్ట్ర సంక్షేమమే ముఖ్యం సార్. మీరు పెద్ద మనసు చేసుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించండి సార్. మా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మేము అన్ని రకాలుగా మద్దతు ఇస్తాం సార్' అని అశేష జనవాహిని ముందు వెల్లడిరచారు. ప్రతీ సందర్భంలోనూ జగన్ ప్రభుత్వం మోదీ నిర్ణయాలను సమర్థిస్తోంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఎన్నడూ ప్రవర్తించలేదు. ఈ విషయాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి తెలుసు. అందుకే ఇటీవల కాలంలో దాదాపు 26000 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. విభజన లోటు కింద 10 వేల కోట్లు, పోలవరం పునరావాస సాయం కింద 16 వేల కోట్లను విడుదల చేసింది. ఈ క్రమంలోనే అమరావతిలో పేదల కోసం 47000 ఇళ్ల నిర్మాణానికి దాదాపు ఏడువందల కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి శుభవార్త చెప్పింది. ఇతర ప్రాంతాల్లో ఇళ్ల మంజూరు వేరు. అమరావతి వేరు. అక్కడ పేదలకు ఇళ్లు మంజూరు చేయడాన్ని రాజధానికి కోసం భూములిచ్చిన రైతులు, తెలుగుదేశం పార్టీ, దాని అనుబంధ మీడియా వ్యతిరే కిస్తున్నాయి. అమరావతి లోని రీజియన్'5 లో దాదాపు 1400 ఎకరాల్లో యాభై వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టు వరకూ స్థానిక రైతులు, నాయకులు వెళ్లడం, ప్రభుత్వ నిర్ణయం మీద స్టే ఇవ్వడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించడం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు కూడా పంపిణీ చేసింది. జులై ఎనిమిదిన వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభిం చడానికి కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇళ్లు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిధులు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రం అభ్యర్థించింది. దీనికి వ్యతిరేకంగా ఎంపీ రఘురామకృష్ణంరాజు లాంటి వాళ్లు కేంద్రానికి లేఖలు రాసినా, మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదు. 47,000 ఇళ్ల నిర్మాణానికి 705 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తీపి కబురు అందించింది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రంలో పర్యటించి జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయని రాజకీయ వర్గాలు, మీడియా భావించాయి. అయితే రాజకీయం వేరు. ప్రభుత్వాల మధ్య సహాయ సహకారాలు వేరు అని అటు మోదీ ప్రభుత్వం, ఇటు జగన్ ప్రభుత్వం రుజువు చేస్తున్నాయి. అందుకే జగన్ ప్రతీ అభ్యర్థనకు మోదీ ప్రభుత్వం సానుకూలం గా స్పందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేయూత ఇస్తోంది.

# 30 స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మీ

**మహబూబ్ నగర్ :**

టీచ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన విద్యను అందించేందుకు దత్తత తీసుకునేందుకు ఆ సంస్థ ఫౌండర్, సినీనటి లక్ష్మీ మంచు ముందుకు వచ్చారు. గద్వాలలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో మంచు లక్ష్మీ సమావేశమయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య, కంప్యూటర్ క్లాస్ తదితర మౌళిక వసతులు కల్పించనున్నట్లు ప్రకటించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 30 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడానికి బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఆయా పాఠశాలలకు డిజిటల్ బోధన కోసం ఇప్పటికే మెటీరియల్ సిద్ధం చేసినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 56 పాఠశాలలను దత్తత తీసుకున్నారు. టీచ్ ఫర్ ఛేంజ్‌లో భాగంగా 1-10 తరగతుల పిల్లలకు మూడేళ్ల పాటు మూడు స్థాయిల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా ఆలేరు మండలం పటేల్‌గూడెం పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూములను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చదువులో నైపుణ్యం కల్పించేందుకు 'టీచ్ ఫర్ చేంజ్' సంస్థ సహకరిస్తోంది. టీచ్ ఫర్ ఛేంజ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యతను మెరుగుపరచడం ఈ సంస్థ లక్ష్యం. ఇప్పటికే మంచి గుర్తింపును పొందిన ఈ సంస్థ.. ప్రతి సంవత్సరం నిధుల సమీకరణ కోసం కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. 2014లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రభుత్వ పాఠశాలలో విద్య నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా కొనసాగుతోంది. అంతేకాదు ఫ్లాగ్‌షిప్ వాలంటీర్ ప్రోగ్రామ్, స్మార్ట్ క్లాస్ రూమ్‌ల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు తదితర అంశాల కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తోంది. ప్రస్తుతం 248 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 42 ,080 మంది విద్యార్థులు ఈ సంస్థ నుంచి లబ్ధిపొందుతున్నారని మంచు లక్ష్మి ప్రకటించారు. నాణ్యమైన విద్యను పేద, మధ్యతరగతికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించేందుకు మా సంస్థ ఎప్పుడూ కృషి చేస్తుందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వివిధ కమ్యూనిటీలకు చెందిన చిన్నారుల్లో అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపర్చడానికి ఈ ఎన్జీవో పని చేస్తుంది. ఇందులో భాగంగా శిక్షణ పొందిన వాలంటీర్లు ఎన్జీవో ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్యను బోధిస్తారు. ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లలో చురుగ్గా ఉన్న ఎన్జీవో.. ముంబై, ఢిల్లీ, లక్నో, చెన్నైలకు కూడా తన కార్యకలాపాలను విస్తరించింది.

# ఆపదలో ఉన్న గుండెకు అండగా నిలిచిన మంత్రి వేముల

**హైదరాబాద్**

బాల్కొండ మండల కేంద్రానికి చెందిన బండి పెద్ద మల్లయ్య యాదవ్ గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నాడు ఈవిషయం స్థానిక నాయకులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు 3 లక్షల రూపాయల ఒూఅ మంజూరు చేయించారు. హైదరాబాద్ లోని



మంత్రుల నివాసంలో గురువారం 3 లక్షల రూ. ఎల్ఓసి కాపీని బాధిత సోదరుడు బండి నడ్పి మల్లయ్యకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.నిరుపేదలమైన మాకు గుండె ఆపరేషన్ కొరకు మూడు లక్షల ఒూఅ మంత్రి మంజూరు చేశారని,ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు. బాల్కొండ సర్పంచి భూస సునీత-నరహరి,బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్ మంత్రి వెంట ఉన్నారు

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**కాకినాడ**

తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సు ను లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులుకు గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రం తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్ర గాయాలైన ఐదుగురును రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి పంపించారు. స్వల్ప గాయాలైన ఒకరికి వైద్యం అందిస్తున్నారు.

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి తొలి ఏకాదశి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా భక్తులు పోటెత్తారు.. ఉదయం 4 గంటల నుండి స్వామివారి గిరి ప్రదక్షణలో వేలాదిమంది భక్తులు స్వామివారిని నేరుగా ప్రసన్నం చేసుకునేందుకు భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణం నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఆలయంలో శతఘటభిషేకం నిర్వహించారు స్వామివారి అభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో లక్ష్య పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది..

## బస్సు బోల్తా..ప్రయాణికులకు గాయాలు

**యాదాద్రి భువనగిరి**

వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదస్థలానికి చేరుకున్నపోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బెంగళూరు నుండి హైదరాబాద్ మీదుగా వరంగల్ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఏసి బస్సు వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బోల్తా పడింది. అతివేగమే ప్రమాదానికి కారణం. బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారందరికీ గాయాలు అయ్యాయి. బీబీనగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న గుంతలో ప్రైవేటు ట్రావెల్స్ బస్ బోల్తా పడింది. స్థానికులు ముందు అద్దాన్ని పగలగొట్టి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన వారిని 108 సహాయంతో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు..

## కారును ఢీకొన్న లారీ

**విశాఖపట్నం**



విశాఖ ఎన్ఏడి జంక్షన్ కాకాని నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాకాని నగర్ వద్ద కారును లానీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్ఆయి. ఈ ఘటనపై ఎయిర్ పోర్టు జోన్ పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జైయింది. కారులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రయాణిస్తున్నారు.

## సాయి చంద్ హఠాన్మరణం నన్ను తీవ్రంగా కలిచి వేసింది - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్,తెలంగాణ ఉద్యమ కారుడు,గాయకుడు సాయిచంద్ హఠాన్మరం నన్ను తీవ్రంగా కలిచి వేసిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నాకు వ్యక్తిగతంగా ఎంతో బాధను కలిగిస్తోంది. ఎప్పుడు ఎదురైనా ఆప్యాయంగా బాల్కొండ బంగారు కొండ మా ప్రశాంత్ అన్న అని పిలిచే తమ్ముడు ఇక లేడంటే నమ్మలేక పోతున్న. తన ఆట,పాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప స్ఫూర్తి వంతమైన పాత్ర పోషించి,సమాజానికే ఆదర్శంగా నిలిచిన సోదరుడు సాయి చంద్ భౌతికంగా మనకు దూరమైనా,తన గాత్రం రూపంతో మన మధ్య సజీవంగా ఉంటాడు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## జూలై 8న ప్రధాని పర్యటన

**హైదరాబాద్ జూన్ 29**

తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాని తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూలై 8న వరంగల్‌లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. ప్రధాని అధికారిక కార్యక్రమాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని బీజేపీ నిర్ణయించింది. వరంగల్ పర్యటనలో భాగంగా కాజీపేట వ్యాగన్ ఓరలింగ్ సెంటర్‌కు మోదీ శంకుస్థాపన చేయనున్నారు.అలాగే వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్కుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ బీజేపీలో నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో ప్రధాని తెలంగాణ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు 8న హైదరాబాద్‌లో జేపీ నడ్డా అధ్యక్షతన జరగాల్సిన 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల సమావేశం వాయిదా పడింది.

# కూకట్ పల్లిలో కుంగుతున్న భూమి

## భయాందోళనలో స్థానికులు

**హైదరాబాద్**

హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఒక్కసారిగా భూమి కుంగిపోయింది. స్థానిక గౌతమ్ నగర్ కాలనీ లో ఒక ప్రైవేట్ హోమ్ కన్ స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ పనులు చేస్తుండగా భూమి కుంగిపోయింది. ఒక్కసారిగా పెద్ద గుంత ఏర్పడటంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. అపార్ట్ మెంట్ సెల్లార్ లో జిలెటిన్ స్టిక్స్ వాడి బ్లాస్టింగ్ చేయడంతో రోడ్డు కుంగిపోయిందని స్థానికులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. ఓ ప్రైవేట్ కన్ స్ట్రక్షన్ కు చెందిన సంస్థ భారీ ఎత్తున నిర్మాణం చేపట్టింది. నిర్మాణాలు చేపట్టగా సెల్లార్ కోసం తవ్వడంతో పక్కనే ఉన్న రోడ్డు సైతం కుంగిపోయింది. పెద్ద గుంతలా ఏర్పడటంతో కాలనీ వాసులు బయటికి వెళ్లలేని పరిస్థితి తలెత్తడంతో వారు ఆందోళన చేపట్టారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఆ సంస్థ నిర్మాణం చేపట్టిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని.. ఈ విషయాలపై స్థానిక ఎమ్మెల్యేతో పాటు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. బిల్డింగ్ నిర్మాణానికి ముందు అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం చేస్తే జీహెచ్ఎంసీ అధికారులు కూలగొట్టేస్తారని.. అయితే ఇంత పెద్ద నిర్మాణ సంస్థ అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు చేపట్టి, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. స్థానికులు మీడియాతో మాట్లాడారు.. మాకు చిన్న పర్మిషన్ లేషన్ ఇల్లు భాగాన్ని మూడుసార్లు జీహెచ్ఎంసీ అధికారులు కూలగొట్టారు. ఇప్పుడు ఏ పర్మిషన్ ఉందని ఇక్కడ తవ్వేస్తున్నారు. మా ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఓ మహిళ ప్రశ్నించారు. తన పాపకు ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రికి తీసుకెళదామంటే ఇంటి నుంచి వెళ్లేందుకు దారి కూడా లేదని తెలిపారు. 3 నెలల నుంచి కార్పొరేట్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెద్ద పెద్ద అపార్టుమెంట్లు, నిర్మాణాలు సైడ్ వాల్స్ లేకుండా నిర్మిస్తుంటే మా ప్రాణాలకు రక్షణ ఎలా ఉంటుందో చెప్పాలంటూ అధికారులను ప్రశ్నించారు. నిర్మాణం చేపట్టిన పక్కన స్తంభాలు పడిపోతున్నాయని, వందల కుటుంబాలు నివసిస్తున్నారని వారి ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్క లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్ ఏమైపోయారు.. నాలుగు రోజులు విద్యుత్ సౌకర్యం లేదని.. అప్పుడు ప్రభుత్వం, అధికారులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ప్రజలు చనిపోతే తప్పా, ప్రభుత్వం చర్యలు తీసుకునేలా లేదన్నారు. చిన్న చిన్న కారణాలతో సామాన్యుల ఇళ్లు కూలగొట్టే జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పుడు ఎక్కడున్నారు అని నిలదీశారు. ప్రణీత్ అని కన్ స్ట్రక్షన్ కంపెనీకి పర్మిషన్ ఇచ్చారని మీడియాకు స్థానికులు చెప్పారు. పిల్లలకు ఆరోగ్యం బాగాలేదంటే కూడా జీహెచ్ఎంసీ కనికరం చూపకుండా తమ ఇళ్లు కూలగొట్టి ప్రతాపం చూపించిందన్నారు. ఇప్పుడు 30-40 అంతస్తులకు ఎలా పర్మిషన్ ఇచ్చారు. మా ఓట్లు మీకు అవసరం ఉన్నప్పుడు మాత్రమే పట్టించుకుంటారా అని గట్టిగానే అడిగారు.

# రేసు గుర్రాలపై పార్టీల ఫోకస్

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ లో అసంతృప్తిగా ఉన్న నేతలు గొంతెత్తున్నారు. పొంగులేటి, జూపల్లి వంటి నేతలు బయటికి వెళ్లగా? మరో కీలక నేత అధినేతకు అల్టిమేటం ఇచ్చారు. ఈసారి టికెట్ ఇవ్వకపోతే కారు దిగటం ఖాయమేనంటూ హింట్ ఇచ్చేశారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు రేసు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. ముందుగానే 70 నుంచి 80 మంది అభ్యర్థులను కూడా ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో...పలువురు నేతలు అలర్ట్ అవుతున్నారు. సీటుపై తేడా కొడితే చాలు...హైకమాండ్ కు హింట్ ఇచ్చేస్తున్నారు. ఇక అధికార బీఆర్ఎస్ లో చూస్తే...ఈ పరిస్థితి అధికంగా కనిపిస్తోంది. ఇప్పటికే పొంగులేటి, జూపల్లితో పాటు పలువురు నేతలు కారు దిగగా... మరికొందరు కూడా అదే బాటలో వెళ్లేందుకు యోచిస్తున్నారు. ఈ క్రమంలో... రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఓ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ హైకమాండ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్ గా పని చేసిన తీగల కృష్ణారెడ్డి పార్టీ బీఆర్ఎస్ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. వచ్చే ఎన్నికల్లో తనకు మహేశ్వరం టికెట్ ఇవ్వకుంటే కారు దిగటం ఖాయమే అని చెప్పుకొచ్చారు. కోడలు అనితారెడ్డి రంగారెడ్డి జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉండటంతో.... ఒకే ఇంట్లో రెండు పదవులు కుదరవన్నట్లు హైకమాండ్ మాట్లాడుతోందని కామెంట్స్ చేశారు. తిరిగి తాము కూడా విమర్శిస్తే బాగుండదని.... కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితారెడ్డిని పార్టీలోకి తీసుకొని బీఆర్ఎస్ తప్పుచేసిందన్నారు. ఓ మీడియా ఛానెల్ తో మాట్లాడిన ఆయన? ఈ కామెంట్స్ చేశారు. అయితే కాంగ్రెస్ లో చేరుతారా అనేది దానిపై స్పందిస్తూ? ఎవరితోనూ సంప్రదింపులు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. నిజానికి 2018 ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేశారు తీగల. 86వేలకు పైగా ఓట్లు సాధించగా? కాంగ్రెస్ తరపున బరిలో ఉన్న సబితా ఇంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే కొద్దిరోజులకే కాంగ్రెస్ ను వీడిన సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. మంత్రిగా కూడా అవకాశం దక్కించుకున్నారు. ఫలితంగా జిల్లా రాజకీయాల్లో యాక్టివ్ అయిపోయారు. ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గంలో అంతా తానై నడుస్తున్నారు. ఇది కాస్త?. తీగలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికే నియోజకవర్గంలో తీగల వర్సెస్ సబితా ఇంద్రారెడ్డి మధ్య వర్గపోరు, ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. సందర్భాన్ని బట్టి. తీగల తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

# రాహుల్ కాన్వాయ్‌ని అడ్డుకున్న పోలీసులు

**ఇంఫాల్ జూన్ 29**

హింసాత్మక పరిస్థితులతో అట్టుడికిపోతున్న మణిపూర్ సందర్శనకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం అక్కడికి చేరుకున్నారు. 2 రోజులపాటు హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించ నున్నారు. అయితే రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నుంచి ఉద్రిక్త పరిస్థితులు అధికంగా ఉన్న చురచంద్ పుర్‌కి బయలుదేరిన రాహుల్ కాన్వాయ్‌ని రాష్ట్ర పోలీసులు అడ్డుకున్నారు. ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ వద్ద ఆపివేశారు. భద్రతపై ఆందోళనలు నెలకొనడంతోనే కాన్వాయ్‌ని నిలిపి వేసినట్టు వివరించారు. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ని అడ్డుకునే అవకాశాలు న్నాయని, పొరపాటు దాడి జరిగే అవకాశాలు లేకపోలేదని, భద్రతా పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతోనే కాన్వాయ్‌ని నిలిపివేశామని బిష్ణుపూర్ ఎస్పీ చెప్పారు. అక్కడి పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని, గత రాత్రి కూడా ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని వివరించారు. రోడ్డు మార్గాన వెళ్లే అవకాశం లేకపోవడంతో హెలికాప్టర్ ద్వారా వాయుమార్గంలో చురచంద్‌పుర్‌కి చేరుకోవాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. మరికొద్దిసేపట్లో చేరుకునే



అవకాశాలున్నాయి. రాహుల్ తన 2 రోజుల మణిపూర్ పర్యటనలో భాగంగా రిలీఫ్ క్యాంప్‌లను సందర్శించాల నుకున్నారు. అక్కడి పౌర సమాజ ప్రతినిధులతో చర్చించాలని భావించారు. ఇందులో భాగంగానే చురచంద్‌పూర్ వెళ్లాలనుకుంటున్నారు. కాగా మే 3న హింస మొదలైన నాటి నుంచి రాహుల్ గాంధీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండు నెలలుగా అక్కడ హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. 300లకుపైగా రిలీఫ్ కేంద్రాల్లో 50 వేలకుపైగా మంది తల దాచుకుంటున్నారు. ఇప్పటివరకు మైటీ, కుకీ వర్గాలకు చెందిన దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారంటే అక్కడి పరిస్థితి ఏవిధంగా ఉందో చెప్పొచ్చు.కాగా మణిపూర్‌లో మైదాన ప్రాంతాలకు చెందిన మైటీలు తమను గిరిజనులుగా గుర్తించాలని కేసు వేయడం.. ఆ దిశగా చర్యలకు హైకోర్టు ఆదేశాలివ్వడంతో రాష్ట్రంలో మే నెల 3 నుంచి కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ గిరిజనులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలు, అల్లర్లు చోటుచేసుంటున్నాయి. ఆందోళనల్లో పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణనష్టం జరుగుతోంది.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**ఆదోని**

పట్టణంలో 36 వార్డు మేదరిగేరి గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి యువ నేత జై మనోజ్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలుకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో గడపగడపకు వెళ్లి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వముప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జగనన్న అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, రాగి జావా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.రైతులకు రైతు భరోసా, పొదుపు మహిళలకు సున్నా వడ్డీ, ఇతర పథకాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ మరియుప్రజా సమస్యలను తెలుసుకున్నారు.



ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఏమైనా సమస్యలు ఉంటేవెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 36 వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ శాంతమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి వరకు ట్రైలరే... ముందు సినిమా ఉంటుంది

**హైదరాబాద్ :**

తెలంగాణలో మరో ఐదు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారాన్ని దక్కించుకుంటుందని మంత్రికే టీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా 99 స్థానాల్లో విజయం సాధిసా మన్నారు. ఈ తొమ్మిదేళ్లలో ప్రజలు చూసింది కేవలం ట్రైలరేనన్నారు. కేసీఆర్ ఆలోచనల్లో ఇంకా చాలా ప్రణాళికలు ఉన్నాయన్నారు. నానక్ రామ్ గూడలో క్రెడాయ్ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని.. ద్వితీయ శ్రేణి నగరాల్లో 50వేల ఐటీ ఉద్యోగాలను సృష్టంచడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా గత ముఖ్యమంత్రులతో పోలిస్తే కేసీఆర్ ఎంత భిన్నంగా పరిపాలించారో విశ్లేషించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన చంద్రబాబు, వైఎస్ఆర్.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ఉన్న తేడా ఏంటో మున్సిపల్ మంత్రి కేటీఆర్ వివరించారు. చంద్రబాబు ఐటీ, బిజినెస్ రంగాలను ముందుకు నడిపించారు. తనను తాను ఒక సీఈవోగా అభివర్ణించుకునే వారన్నారు. వైఎస్ఆర్ రైతులు, సంక్షేమం, పేదలపై దృష్టి పెట్టారు. వారిద్దరూ కేవలం కొన్ని రంగాలనే ఎంచుకొని రాష్ట్రాన్ని పాలించారున్నారు. కానీ, సీఎం కేసీఆర్ తెలంగాణ లో ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటూనే.. మరో వైపు వ్యవసాయాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. రైతులు, ప్రజల సంక్షేమాన్ని కూడా ఆయన మారువలేదని మంత్రి కేటీఆర్ క్రెడాయ్ సభ్యులకు తెలిపారు. అన్ని వర్గాల వారి సంక్షేమానికి కేసీఆర్ పని చేసినందున వచ్చే ఎన్నికల్లో ఆయన మరోసారి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నాము. నీళ్ల బాధ తీరింది. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయిన కేటీఆర్ చెప్పారు. 1940లో కట్టిన అప్పర్ మానేరు కోసం రైతులు హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసిన రోజులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టు ఎండాకాలంలో కూడా నిండు కుండలా ఉందని చెప్పారు. ఇలాంటి మార్పులు రావాలంటే నాయకుడిలో చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష ఉండాలని మంత్రి కేటీఆర్ అన్నారు. 67 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలోనే సాధ్యపడిందంటే అందుకు సీఎం కేసీఆర్ దార్శనికతే కారణమని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నగరం నాది అని చెప్పుకోవడానికి మనమే కాకుండా, మన పిల్లలు కూడా గర్వ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఎన్నో అనుమానాలు, అపోహలు ఏర్పాడ్డాయి. ముఖ్యంగా నిర్మాణ రంగంలో ఉన్న వాళ్లు చాలా కంగారు పడ్డారు. 10 ఏళ్ల క్రితం ఇందిరా పార్క్ వద్ద పారిశ్రామికవేత్తలు ధర్నా చేశారు. పవర్ హాలీడేలు పెడితే మేము ఎలా బతకాలి, మా కార్మికులకు ఎలా ఉపాధి దొరుకుందని ఆవేదన చెందారు. ఒక వైపు రైతుల ధర్నాలు. మోటార్లకు కరెంటు కావాలని.. మరోవైపు నీళ్ల గోస ఉండేది. అప్పట్లో ఊర్లలోకి పోవాలంటే భయమేస్తుండేది. కరెంటు, నీళ్లకు కూడా ఈ ప్రాంతం చాలా ఇబ్బంది పడిందని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. సాయిచంద్ మరణంతో కార్యక్రమం రద్దు చేయాలనుకున్నామని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో కార్యక్రమానికి హాజరయ్యానని కేటీఆర్ తెలిపారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

# జితేందర్ రెడ్డి వివాదస్పద ట్వీట్

**హైదరాబాద్ :**

లోలోపల కుమ్ములాటలకు కాలం చెల్లింది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఎవరు ఎటో తేల్చుకునే టైం వచ్చింది. అందుకే ఆయా పార్టీల్లో ఉన్న అసంతృప్త నేతలంతా బయటకు వస్తున్నారు. బీజేపీలో ఎప్పటి నుంచో అసంతృప్తిగా ఉంటున్న మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి వివాదాస్పద ట్వీట్ వైరల్‌గా మారుతోంది. తమ పార్టీ నేతలపై సెటైర్లు వేస్తూ ఆయన చేసిన పోస్ట్ ఉదయం నుంచి వైరల్‌గా మారుతోంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న బీజేపీ లీడర్లకు ఇలాంటి ట్రీట్మెంట్ అవసరం అంటూ ఓ మొరటు వీడియోను ఆయన పోస్టు చేశారు. కాసేపటికే దాన్ని డిలీట్ చేశారు. అయితే దాన్ని నెటిజన్లు ఫోటోలు తీసి వైరల్ చేశారు. ఎలాగూ విషయం బయటకు వచ్చిందని గ్రహించిన జితేందర్‌రెడ్డి మరోసారి అదే వీడియోను పోస్టు చేశారు. ఈసారి పోస్టు చేసిన వీడియోను అగ్రనేతలందరికీ ట్యాక్ చేశారు. గత కొంత కాలంగా తెలంగాణ బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు మామూలుగాలేవు. ఏకంగా అధినాయకత్వం కొందరిని పిలిచి మాట్లాడి సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. కానీ అలా జరిగి వారం తిరగక ముందే మరోసారి నేతల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి.కాసేపటికే మరో ట్వీట్ చేసిన ఆయన బండి సంజయ్‌ను ప్రశ్నించేటోళ్లకు ఇలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలనే ఈ ట్వీట్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఆయన ఏమన్నారంటే" కేసిఆర్ సోషల్ మీడియా ఊరకుక్కలకు తెల్వాల్సిన ముచ్చట ఏంటిదంటే... బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్లకు ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాల్నో చెప్పే ప్రయత్నాన్ని తప్పుగవ అర్థం చేసుకునే ఊరకుక్కల్లార. బిస్కెట్ల కోసం బరితెగించకుర్రి" అని తీవ్ర పదజాలంతో మరో ట్వీట్ చేశారు.

# హైదరాబాద్‌లో 40 కోట్ల రూపాయల మరొక భారీ స్కామ్

**హైదరాబాద్ జూన్ 29**

హైదరాబాద్‌లో మరొక భారీ మోసం వెలుగు చూసింది. పన్ను రిఫండ్ కుంభకోణాన్ని ఆదాయపు పన్ను శాఖ బట్టబయలు చేసింది. 40 కోట్ల రూపాయల స్కామ్‌ని ఐటీ అధికారులు బయటపెట్టారు. దీనిలో 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్‌లు, రైల్వేలు, పోలీసు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్టు ఐటీ అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విజయవాడల్లోని పలు ఐటీ కంపెనీల్లో సోదాలు జరిగాయి. ఐటీ శాఖనే బురిడి కొట్టించిన కంపెనీలు, వ్యక్తులపై కేసులు నమోదుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా కంపెనీలు, వ్యక్తులకు నోటీసులు ఇవ్వనున్నట్లు ఐటీ అధికారులు తెలిపారు. అదనపు కన్సల్టెంట్‌లు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. నిజాంపేట్, ఎల్బీనగర్, వనస్థలిపురంలోని పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది. ఈ స్కాం లో కన్సల్టెంట్లు, ఉద్యోగులు ఉన్నారని ఐటీ అధికారులు తెలిపారు. కన్సల్టెంట్‌లు, ఏజెంట్ల రీఫండ్ మొత్తంపై 10% కమీషన్ కోసం రిటర్న్‌లను దాఖలు చేశారు. 2017లో సైతం ఐటీ ఇదే తరహా మోసాన్ని గుర్తించింది. 200 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులలో ఉన్న వైకల్యాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల ద్వారా తప్పుడు రీఫండ్‌లను క్లెయిమ్ చేశారని ఐటీ అధికారులు తెలిపారు.



# కొడుకును హతమార్చిన తండ్రి

**శ్రీకాకుళం**

ఓ వ్యక్తి భార్యను అనుమానించి కుటుంబాన్నే హత్య చేయాలని అనుకున్నాడు. అందరూ నిద్రిస్తుండగా.. ముందుగా పెద్ద కుమారుడిని కత్తితో నరికేశాడు. అనంతరం భార్యపై వేటువేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్న చిన్నకుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. భార్య కూడా స్వల్పంగా గాయపడింది. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామంలో జరిగింది. కుప్పిలి గ్రామానికి చెందిన కొంద్ర కుప్పయ్యకు భార్య హరమ్మ, ఇద్దరు కుమారులు తాతారావు(26), కామరాజు, ఇద్దరు కుమార్తెలు అప్పయమ్మ (వివాహిత), లక్ష్మి ఉన్నారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుప్పయ్య కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్నాడు. కుటుంబ సభ్యులతో ఎప్పుడూ తగాదా పడేవాడు. భార్యాభర్తల గొడవలపై గ్రామంలో పలుమార్లు పంచాయితీ జరిగినా కుప్పయ్య వైఖరిలో మార్పు రాకపోగా, భార్యతో పాటు ఆమెను సహకరిస్తున్నారని కుటుంబ సభ్యులపై కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో అందరూ నిద్రిస్తుండగా కత్తితో తాతారావుపై దాడిచేశాడు. తాతారావు గట్టిగా కేకలు వేస్తూ అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో మిగిలిన కుటుంబ సభ్యులంతా నిద్ర నుంచి మేల్కొన్నారు. ఆ తర్వాత కుప్పయ్య భార్యను చంపేందుకు ప్రయత్నించగా కామరాజు అడ్డుకోవడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో హరమ్మ కూడా గాయపడింది. మిగిలిన కుటుంబ సభ్యులంతా పరుగులు తీశారు. ఇరుపొరుగు వారు రావడంతో కుప్పయ్య పరారయ్యాడు. గాయపడిన కామరాజు, హంమ్మను శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. కామరాజును మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. శ్రీకాకుళం డీఎస్పీ శృతి, జేఆర్‌పురం సీఐ ఆదాం ఘటనా స్థలాన్ని సందర్శించారు. సీఐ ఆదాం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుండి జారిపడ్డ సాఫ్ట్ వేర్ ఇంజనీర్

**హైదరాబాద్ :**

తొలి ఏకాదశి పర్వదినాన ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం కనిపిస్తుంటే.. ఈ ఇంట్లో మాత్రం తీరని విషాదం అలుముకుంది.. సెల్ ఫోన్ కాపాడుకునే ప్రయత్నం యువ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ప్రాణాలు బలి తీసుకుంది. రైలు మార్గంలో దోపిడీ దొంగల దుర్మార్గం.. ఈ యువ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నిండు ప్రాణాలు బలి తీసుకుంది. దొంగల నుండి తన సెల్‌ఫోన్‌ను కాపాడుకునే ప్రయత్నంలో రైలు నుండి జారిపడ్డ సాఫ్ట్ వేర్ ఇంజనీర్.. అదే రైలు కిందపడి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన బీబీనగర్ వద్ద జరిగింది. మృతుడి స్వగ్రామం కమలపూర్ మండలం నెరేళ్ల గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాంత్ హైదరాబాద్ లోని ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇవాళ సెలవుదినం కావడంతో ఇంట్లో తల్లిదండ్రులతో కలిసి తొలిఏకాదశి పూజల్లో పాల్గొనేందుకు వస్తున్నాడు. బుధవారం సాయంత్రం శాతవాహన రైల్‌లో సికింద్రాబాద్ నుండి కాజిపేటకు బయలుదేరాడు. బీబీనగర్ సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన కర్రలతో కాపుకాసిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు సెల్ ఫోన్ చోరీకి ప్రయత్నించారు. ఫుట్ బోర్డ్ వద్ద నిలబడి ఉన్న శ్రీకాంత్ చేతిలోని సెల్ ఫోన్‌ను కర్రతో కొట్టి లూటీ చేసేందుకు ప్రయత్నించారు. తన సెల్ ఫోన్ కాపాడుకునే ప్రయత్నంలో శ్రీకాంత్ రైలు నుండి జారిపడ్డాడు. దురదృష్టవశాత్తు అదే రైలుకింద జారిపడడంతో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సెల్ ఫోన్ లూటీకి ప్రయత్నించిన ఆ దుండగులు అక్కడినుండి పారిపోయారు. పండుగకు ఇంటికి వస్తున్నానన్న కొడుకు రాకకోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు రాములు -ధనమ్మ.. శ్రీకాంత్ మరణవార్త తెలియగానే బోరున విలపిస్తున్నారు. పండుగ పూట ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది. సెల్ ఫోన్ దొంగల స్వార్థం ఇంత దారుణానికి కారణమైంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఆర్పీఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈటెలతో మేడ్చల్ డీసీపీ భేటీ

**హైదరాబాద్ :**

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కి ప్రాణహాని ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన భద్రతపై మేడ్చల్ డీసీపీ సందీప్ ఆరా తీశారు. డీజీపీ అంజనీ కుమార్ ఆదేశాల మేరకు శామీర్‌పేటలోని ఈటల నివాసానికి వచ్చిన డీసీపీ సందీప్.. భద్రత విషయమై ఆయనతో చర్చించారు. బీఆర్ఎస్ ఎమ్ఎల్సీ కౌశిక్‌రెడ్డితో తనకు ప్రాణహాని ఉందని డీసీపీకి ఈటల తెలిపారు. ఈ మేరకు ఆయన భద్రతపై డీజీపీ అంజనీ కుమార్‌కి నివేదికను ఇవ్వనున్నారు డీసీపీ సందీప్.కాగా, 2 రోజుల క్రితం ఈటల రాజేందర్ దంపతులు ప్రాణహాని ఉందని చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపాయి. ఈటల దంపతుల వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కేటీఆర్.. తెలంగాణ డీజీపీతో మాట్లాడి, సీనియర్ ఎఖూతో వెరిఫై చేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపునే సెక్యూరిటీ ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఈటలతో మాట్లాడి భద్రత అంశాలను పరిశీలించాలని మేడ్చల్ డీసీపీని తెలంగాణ డీజీపీ ఆదేశించారు. అంజనీ కుమార్ ఆదేశాల మేరకు నిన్న ఉదయం ఈటల ఇంటికి వచ్చిన డీసీపీ.. ఇంటి పరిసరాలను పరిశీలించారు. అయితే రాజేందర్ బుధవారం అందుబాటులో లేకపోవడంతో గురువారం మళ్లీ ఆయన ఇంటికి వెళ్లి కలిశారు డీసీపీ సందీప్.

## 'సంపర్క్ సే సమర్థన్' పేరుతో బీజేపీ

**న్యూఢిల్లీ :**

'సంపర్క్ సే సమర్థన్' పేరుతో బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సమాజంలో ఉన్న ప్రముఖులను బీజేపీ నేతలు కలుస్తున్నారు. మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాజాగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రముఖ బాక్సర్ రోహిత్ టోకాస్‌ను కలుసుకున్నారు. న్యూఢిల్లీకి సమీపంలో ఉన్న మునిర్కా అనే గ్రామంలో రోహిత్ ఇంటికి వెళ్లిన మంత్రి ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి క్రీడా రంగానికి మోదీ చేస్తున్న కృషిని వివరించారు. అలాగే బీజేపీ పాలలోన క్రీడల్లో దేశం సాధించిన ఘనతలను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..'రోహిత్ టోకాస్ బాక్సింగ్‌లో పతకాలు సాధించి దేశ ఖ్యాతిని పెంచడమే కాకుండా రైల్వేలో ఉద్యోగాన్ని నిర్వర్తిస్తున్నారు. అంతటితో ఆగకుండా భవిష్యత్తు క్రీడాకారులను సైతం తీర్చిదిద్దుతున్నారు. రోహిత్ నుంచి మనమంతా చాలా నేర్చుకోవాల్సి ఉంది. మొదట స్వి?మ్మింగ్, ఆ తర్వాత బాక్సర్ రాణించి దేశానికి మెడల్‌ను తీసుకొచ్చారు' అని చెప్పుకొచ్చారు. ఇక క్రీడా రంగానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి గురించి వివరించిన మంత్రి..'దేశంలో క్రీడారంగానికి, క్రీడాకారుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారు. దేశాన్ని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా తీర్చిదిద్దారు. దేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు మోదీ నిరంతరంగా శ్రమిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ నేతృత్వంలోని బీజేపీ గెలవడం ఖాయం, దేశం మరింత ముందుకు వెళ్లడం ఖాయం. భారత దేశం సూపర్ పవర్‌గా ఎదగాలంటే ప్రజల ఆశీస్సులతో మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి' అని పిలుపునిచ్చారు.

## అనుమానస్పదస్థితిలో అధికారి మృతి

**ఏలూరు**

ఏలూరు జిల్లా వ్యవసాయశాఖ జిల్లా డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ గద్దె తిరుపతయ్య అనుమానాస్పద స్థితిలో ఆశాఖ కార్యాలయం లోని విశ్రాంతి గది బాత్రూమ్‌లో మృతి చెందారు. తెనాలి జిల్లా అమృతలూరి మండలం పేపర్రుకు చెందిన గద్దె తిరుపతయ్య వ్యవసాయశాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన అనంతపురం నుంచి బదిలీపై ఈ నెల 3న ఏలూరు జిల్లాకు వచ్చి విధుల్లో చేరారు. అనంతరం ఆయన సెలవు పెట్టి ఇంటికి వెళ్లిపోయారు. తిరిగి ఈనెల 26న విధుల్లోకి చేరారు. అదే రోజు సాయంత్రం ఆశాఖ కార్యాలయంలో ఉన్న అతిథి గృహంలో ఉన్నారు. మరుసటి రోజు 27న విధులకు హాజరు కాలేదు. బుధవారం కూడా ఆయన విధులకు హాజరు కాలేదు. దీంతో బుధవారం ఉదయం వాచ్‌మన్ అతిథి గృహానికి వెళ్లాడు. తలుపులు ఎంత కొట్టినా తీయకపోవడంతో వెనుకవైపు కిటికీలోంచి చూడగా బాత్రూమ్‌లో ఆయన కాళ్లు కనిపించాయి. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం నుంచి దుర్గంధం రావడం ద్వారా బాత్రూంలో గుండెపోటుకు గురై మృతి చెంది ఉంటారని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.

## భార్యను కత్తితో పొడిచిన భర్త

**కర్నూలు**

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను భర్త కత్తితో పొడిచిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో జరిగింది.మారుతీనగర్‌లో చక్రవర్తి- సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. గత కొన్ని రోజులుగా దంపతులు మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం దంపతుల మధ్య గొడవ జరగడంతో చక్రవర్తి కత్తి తీసుకొని భార్య సునీతపై దాడి చేశాడు. ఈ దాడిలో సునీత తీవ్రంగా గాయ పడడంతో ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## పొంగులేటి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ సర్కార్‌పై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఖమ్మం వేదికగా జూలై 2న జరగనున్న సభను అడ్డుకునేందుకు కేసీఆర్ సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఆ సభ జరగకుండా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని, ఆ సభకు వెళ్తే పథకాలు కట్ చేస్తమని ప్రజలను బెదిరిస్తున్నారని పొంగులేటి ఆరోపించారు.ఇంకా సభ నేపథ్యంలో ఆర్‌టీసీ బస్సులను ఇవ్వకుండా వేధిస్తున్నారని, ప్రైవేట్ వాహనాలు కూడా రాకుండా చెక్‌పోస్ట్‌లు పెట్టారని బీఆర్ఎస్ నాయకులపై పొంగులేటి శ్రీనివాసరావు పలు ఆరోపణలు చేశారు. అయితే బీఆర్ఎస్ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ సభను సక్సెస్ చేస్తామని తేల్చి చెప్పారు పొంగులేటి. కాగా, ఇటీవల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వయం ఖమ్మం వేదికగా తాము హస్తం పార్టీలో చేరతామని.. అందుకోసం నిర్వహించే సభకు రాహుల్ గాంధీ రావాలని ఆహ్వానించారు. జూలై 2న జరిగే ఈ సభలోనే పొంగులేటి, జూపల్లి సహా నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సారెడ్డి, ఇతర నేతలు గుర్నాథ్ రెడ్డి, ముద్దప్పా దేశ్ ముఖ్, కిష్టప్ప వంటి పలువురు రాజకీయ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.

## కేంద్రానికి కేటీఆర్ ఫ్యామిలీ దొరికిపోయింది

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లు హైదరాబాద్ రోడ్ల విస్తరణ, మెట్రో రైలు వంటి రాష్ట్ర ప్రయోజనాల గురించి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబ అక్రమాస్తులను కాపాడుకునేందుకే వెళ్లార న్నారు. ఇటీవల కల్వకుంట్ల కుటుం బానికి చెందినవారి కంపనీలపై వరుసగా ఐటీ దాడులు జరుగుతున్నాయని... ఈ క్రమంలోనే భారీగా ఆస్తుల వివరాలు బయటపడ్డాయని అన్నారు. ఈ ఐటీ దాడుల వివరాలు బయటకు రాకుండా కేటీఆర్ మీడియాను మేనేజ్ చేసారని రేవంత్ అన్నారు.ఐటీ దాడుల్లో పట్టుబడ్డ తమ ఆస్తులను కాపాడుకునేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారని ఆరోపించారు. పదేళ్లుగా తెలంగాణలో దోచుకుని కూడబెట్టిన ఆస్తుల కోసమే తప్ప ప్రజలకోసం కేటీఆర్ ఢిల్లీకి వెళ్ళలేదన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలు , కేసీఆర్ ఒక్కటేనని రేవంత్ రెడ్డి అన్నారు. వందకోట్ల లిక్కర్ స్కామ్ కు పాల్పడ్డారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై విచారణ జరపిస్తున్న బిజెపి ప్రభుత్వం లక్షకోట్లు దోచుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ పై ఎందుకు విచారణ చేయించడంలేదని ప్రశ్నించారు. దీన్నిబట్టే డిల్లీ బిజెపి నేతలు, బిఆర్ఎస్ ఒక్కటేనని అర్థమవుతుందని రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ కు దుబాయ్ అంటే చాలా ఇష్టమని... తెలంగాణలో దోచుకున్న సొమ్ముతో ఆయన అక్కడ సెటిల్ అవుతారంటూ రేవంత్ ఎద్దేవా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ రాష్ట్రాన్నే కాదు దేశాన్ని విడిచి పారిపోవడం ఖాయమని రేవంత్ అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ బిజెపిలో వుంటూ బిఆర్ఎస్ ను ఎదిరించాలనుకునే భ్రమలో నాయకులు వుండొద్దని రేవంత్ సూచించారు. బిజెపి, బిఆర్ఎస్ ది సాదాసీదా బంధం కాదు ఫెవికాల్ బంధమని అన్నారు. బిఆర్ఎస్ ను ఓడించాలంటూ కాంగ్రెస్ తోనే సాధ్యమని... అందుకోసం కాంగ్రెస్ లోకి రావాలని రేవంత్ సూచించారు. డిల్లీ చుట్టు తిరగడం కంటే తెలంగాణ గల్లీల్లో తిరుగుతూ తెలంగాణకు విముక్తి కల్పిద్దామని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ నేత జితేందర్ రెడ్డి చేసిన ట్వీట్‌కు రేవంత్ రెడ్డి ఇదే తరహాలో రిప్లయ్ ఇచ్చింది.జితేందర్ రెడ్డి ట్వీట్‌కు రేవంత్ రెడ్డి ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై మాజీ ఎంపీ ఇంకా ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు.

## విపక్షాలవి అసత్యప్రచారాలు

**భీమవరం**

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని తెలుసుకోకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. భీమవరంలోని ఏఎస్ఆర్ సాంస్కృతి కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి అమ్మఒడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు సైతం ఉన్నత విద్యనభ్యసించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనే సంకల్పంతో సీఎం జగన్ విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. కోట్లాది రూపాయల ఖర్చుతో విద్యనందిస్తుంటే చంద్రబాబు, పవన్ మరుగుదొడ్లు బాగాలేవని, స్కూళ్లు మూసివేస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. వేదికపై విద్యార్థుల ను గతంలో స్కూల్స్‌కు ఇప్పటి స్కూల్స్‌కు ఉన్న తేడాను మంత్రి అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం విద్య లో 15వ స్థానంలో ఉండగా సీఎం జగన్ చేపట్టిన చర్యలతో ఇప్పుడు మూడో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు అండగా ఉండేందుకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 42,61,965 తల్లుల బ్యాంకు ఖాతాల్లో నాలుగో విడత రూ.6,393 కోట్లు జమచేస్తున్నట్టు మంత్రి కారుమూరి చెప్పారు.

## గంజాయి గ్యాంగ్ అరెస్టు

**గుంటూరు**

గంజాయిని అమ్ముతున్న ఆరుగుర్ని పల్నాడు జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతోపాటు కారును సీజ్ చేశారు.ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, డీఎస్పీ కెవి మహేష్ పర్యవేక్షణలో టూటౌన్ సిఐ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్.ఐ రహంతుల్లా, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన ముత్తుపాటి అమర్, చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలేనికి చెందిన మర్రి చిన్నకోటేశ్వరరావు, యడ్లపాడు మండలం తిమ్మాపురానికి చెందిన జంగా నరేంద్ర, వాసిమల్ల జాషువా డానియేల్, విశాఖ జిల్లా నక్కపల్లికి చెందిన నెమలి వీరబాబు, విశాఖ జిల్లా మాడుగుల మండలం నుర్మతి పంచాయతీకి చెందిన వాంకుడోత్ బాలాజీ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విస్తృత సోదాలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని పోలీస్ అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశించారు. లాడ్జీల్లో అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలపాలన్నారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టామని, నాటు సారాయి తాయారు చేసి అమ్ముతున్న 17 మందిపై పీడీ యాక్టు అమలు చేసి జైలకు పంపించడం వల్ల నాటు సారాను జిల్లాలో నిర్మూలించామని చెప్పారు. రెండ్రోజుల క్రితం గంజాయి అమ్ముతూ 3 కేసులు ఉన్న దుర్గి మండలానికి చెందిన మహిళపై పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిచినట్లు తెలిపారు. మత్తుపదార్థాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, డి-అడిక్షన్ సెంటర్లలో కౌన్సెలింగ్ ఇప్పించడం, అక్రమరవాణా, విక్రయాలు చేసే వారిలో పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు తేవడం వంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్న పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ జూన్ 29**

;తెలంగాణ ఐసెట్ ఫలితాలను వెల్లడయ్యాయి. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, టీఎస్ఐసీఈటీ చైర్మన్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీ వెంకట రమణ, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఎస్‌కే మహమూద్, టీఎస్‌సీహెచ్ఈ సెక్రెటరీ శ్రీనివాసరావు విడుదల చేశారు. ఐసెట్‌లో నూకల శరణ్‌కుమార్ అనే విద్యార్థి మొదటి ర్యాంకు సాధించారు. సాయి నవీన్, రవిజేత వరుసగా రెండు, మూడు ర్యాంకులు సాధించారు. ఎంబీఏ ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి మే 26, 27 తేదీల్లో తెలంగాణలో 16, ఏపీలోని నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. 70,900 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

## ఈసారీ గెలుపు నాదే

**మాచర్ల**

ఓటమి అంటే తెలియని రాజకీయ చరిత్ర తనదని మాచర్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. 2024లో కూడా మాచర్లలో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. 2009 నుంచి ఓటమి ఎరగకుండా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు. 2024లో తనను ఓడించగలిగితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ప్రకటించారు.ఎమ్మెల్యేగా నాలుగు సార్లు తాను పోటీ చేస్తే.. తనపై నలుగురు అభ్యర్థులను టీడీపీ రంగంలోకి దించిందని.. అయితే, అందరూ తన చేతిలో ఓడిపోయారని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. మాచర్లలో జరుగుతున్న ప్రతి చిన్న సంఘటనను రాజకీయంగా తనపై రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నేతల బెదిరింపులకు భయపడే వారు ఇక్కడ ఎవరూ లేరని వార్నింగ్ ఇచ్చారు.

## పదవులకోసం పార్టీలోకి రాలేదు

**కోనసీమ**

30 ఏళ్ల రాజకీయ జీవితంలో వివాదాలకు దూరంగా ఉన్నాను అంటున్నారు ఏపీ మంత్రి పినిపే విశ్వరూప్ . వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకునే మాట్లాడతానని.. పదవుల కోసం తాను పార్టీలోకి రాలేదన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి శిష్యుడిగా జగన్‌కు మద్దతు ప్రకటించాలనే పార్టీలోకి వచ్చాను అన్నారు. తనకు పార్టీ మారే ఆలోచన లేదని.. తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు. కోనసీమలో పవన్‌కళ్యాణ్ వారాహి విజయ యాత్రపై స్పందించమంటేనే తాను తిరుమలలో మాట్లాడాను అన్నారు. పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు.ప్రజాస్వామ్యంలో జనసేన పార్టీ మెజారిటీ తెచ్చుకోవాలని.. అత్యధిక స్థానాల్లో పోటీ చేయాలని చెబితే దాన్ని వక్రీకరించారని మంత్రి అన్నారు. జగన్ తనను మొదటి కేబినెట్‌లో మంత్రిగా తీసుకున్నారని.. రెండోసారి తనకు కీలక బాధ్యతలు అప్పగించారన్నారు. తాను పవన్ పార్టీకి సానుభూతిపరుడినని చెప్పలేదని.. కోనసీమలో సామాజిక వర్గాలను సమన్వయం చేసుకున్నవారే రాజకీయం చేయగలరని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎస్సీ, కాపు, శెట్టిబలిజ వర్గాలను నొప్పించని వారిలో బత్తిన సుబ్బారావు, జీఎంసీ బాలయోగిలనే చూశాను అన్నారు.ప్రజాస్వామ్యంలో ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని.. ఓ వ్యక్తి అంటే కొంతమందికి ఆరాధ్య భావం ఉంటుందన్నారు. ఆ వ్యక్తిని తిట్టి.. తానెందుకు కొంతమందికి విలన్ అవ్వాలని ప్రశ్నించారు. తాను పదవుల కోసం పార్టీలోకి రాలేదన్నారు. రాజకీయ పార్టీలను, ఆ నాయకులను తాను విమర్శించలేదు కాబట్టి తాను ఆ పార్టీల సానుభూతి పరుడిని అనుకోవడం వాస్తవం కాదన్నారు. కోనసీమలోని సామాజిక వర్గాలను సమన్వయం చేసుకోగలిగిన వారే ఇక్కడ రాజకీయం చేయగలరన్నారు. సామాజిక వర్గాలను కించ పరిచే ఉద్దేశ్యం తనకు ఉండదని.. తాను బ్యాలెన్స్‌గా మాట్లాడుతాను అన్నారు. తిరుమలలో తాను మాట్లాడిన దాంట్లో తప్పు లేదన్నారు.

## తిరుమల గగనంలో మళ్లీ విమానం

**తిరుమల**

తిరుమలలో మరోసారి విమానాలు వెళ్లడం కలకలం రేపుతోంది. తిరుమల క్షేత్రానికి సమీపంలో విమానాలు వెళ్లడం చర్చనీయాంశమైంది. ఆలయ గోపురం.. గొల్లమండపానికి మధ్య ఓ విమానం వెళ్లగా.. ఆలయానికి సమీపంలో మరో విమానం వెళ్లింది. గత కొంత కాలంగా తిరుమల కొండపై తరుచుగా విమానాలు వెళ్తున్నాయి. ఆగమ నిబంధనలకు వ్యతిరేకమని టీటీడీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా విమానయాన శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. తరుచూ ఆలయంపై విమానాలు వెళ్తుండడంపై శ్రీవారి భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబు పీఏ సహా 45 మంది కేసు నమోదు

**కుప్పం**

చిత్తూరు జిల్లా రామకుప్పం పోలీసు స్టేషన్లో 45 మంది తెదేపా నాయకులపై కేసు నమోదైంది. రామకుప్పం మండలం ఉనిసిగానిపల్లె మాజీ సర్పంచి మహాదేవి, ఆమె భర్త జయశంకర్లను ఎస్సై దూషించి ఎన్ కౌంటర్ చేస్తానని గత వారం కుప్పం కోర్టు వద్ద బెదిరించారు. ఎస్సై వ్యాఖ్యలను నిరసనగా తెదేపా ఆధ్వర్యంలో బుధవారం పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. విధులకు ఆటంకం కలిగించారంటూ హెడ్ కానిస్టేబుల్ మణి చేసిన ఫిర్యాదు మేరకు తెదేపా అధినేత చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి (పీఏ) మనోహర్ తోపాటు మరో 44 మందిపై రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు.

# బక్రీద్, తోలి ఏకాదశి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు

**కోరుట్ల**



జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బక్రీద్,తోలి ఏకాదశి పండుగల సందర్భంగా కోరుట్ల పట్టణంలో అన్ని మసీదుల, ఆలయాల ప్రార్థన మందిరాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పకడ్బందీగా అన్ని భద్రతా ఏర్పాటు చేశారు.. బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు భక్తిశ్రద్ధతో జరుపుకొని ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నామని కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సైఈ .కిరణ్ కుమార్ ఆకాంక్షించారు.. పట్టణంలోని అల్లామియా గుట్టలోని ఈద్గా,ఐబి లోని ఈద్గా మజీద్,రహీంపూర లోని ఖూబా మజీద్ లతోపాటు ప్రధాన దేవాలయాల వద్ద గట్టిబందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు..ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈద్ అల్ ఆధా(బక్రీద్), తొలి ఏకాదశి పండుగలు సందర్భంగా ఈద్గాలు, మసీదు దేవాలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు, పూజలు చేసుకుని విధంగా కోరుట్ల పట్టణంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సోషల్ మీడియా పై నిఘా ఉంచామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, భారతదేశం ఒక సర్వమత సమ్మేళనం అని కోరుట్ల పట్టణం హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతిక అని ఒకరి మనోభావాలను మరోకరు గౌరవించుకుంటు , శాంతి భద్రతలకు భంగం, వాటిల్లకుండా ప్రభుత్వం సూచించిన నియమ నింబధనలనం పాటిస్తూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో సంతోషంగా పండుగలు జరుపుకున్నారని, త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరు లందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరుపు కోవడానికి పోలీసులు సహకరించిన పట్టణ లోని పీస్ కమిటీ సభ్యులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్సై ఈ కిరణ్ కుమార్, కథలాపూర్ ఎస్సై కిరణ్ ,పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతిఫలం బక్రీద్ పండుగ

**కౌతాళం**



కౌతాళం మండలం లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో మసీదులలో ఈద్గా లాలో. ఈమమ్ లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి ఈ సందర్భంగా త్యాగాల పండుగ బక్రీద్ ..బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హా' అంటే ? "త్యాగాల ప్రతిఫలం పండుగని పేర్కొన్నారు.ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగ నిరతిని" పెంపొందించటానికి "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగిం దన్నారు. త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశం,అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి. అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా–ద్వేషాలను బలి ఇవ్వాలి... వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి..చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలని కోరారు. త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటమనే ప్రక్రియకు ,సార్థకత ,చేకూరుతుందని దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తూ?ముస్లిం సోదరులకు మొహమ్మద్ ముత్తాలి, మౌళి సబ్ ,సద్దాం హుస్సేన్ తెలియజేశారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు

# టీ కాంగ్రెస్‌లో పొంగులేటి, జూపల్లి చేరిక తుఫాన్!..

**హైదరాబాద్ జూన్ 29**



టీ కాంగ్రెస్ అంటేనే అంతర్గత కొట్లాటలు.. పదవుల కోసం పాకులాటలు.. సొంత పార్టీ నాయకుల పైనే అలకలు.. లుకలుకలు. ఇప్పుడు ఆ కొట్లాట ఢిల్లీకి చేరింది. మళ్లీ పాతకథే తెరమీదకి వచ్చింది. బీఆర్ఎస్ బహిష్కృత నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుసహా మరికొందరు సోమవారం ఢిల్లీ రాహుల్‌గాంధీతో సమావేశం కాగా, వారికి వ్యతిరేకంగా అప్పుడే కాంగ్రెస్ మార్క్ గ్రూప్ రాజకీయాలు ఊపందుకొన్నాయి. వీరి చేరికపై తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరెవరు ఏమనుకుంటున్నారు చూస్తే ..వీరి చేరికపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న ఖమ్మం ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి..ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో సమావేశమయ్యారు. కేంద్ర మాజీమంత్రి అయిన తనకు చెప్పకుండానే పొంగులేటిని పార్టీలో ఎలా చేర్చుకుంటారని అసంతృప్తి వెళ్లగక్కారు. తమ స్వార్థం కోసం కాంగ్రెస్‌ను ఉపయోగించుకోవాలనుకునే వారికి అంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరమేంటని ఠాక్రేను నిలదీశారు. ఇక టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా మాణిక్‌రావు ఠాక్రేతో భేటీ అయి ఇదే విషయంపై పెదవి విరిచినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే..కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఢిల్లీకి వెళ్లిన పొంగులేటి, జూపల్లిని టీ కాంగ్రెస్‌లోని కొందరు నాయకులు దగ్గరుండి మరీ రాహుల్‌గాంధీతోపాటు ప్రియాంకగాంధీని కూడా కలిపించారు. రాహుల్ ఒక్కరినే కలిస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పినా..ఆయన వ్యతిరేక గ్రూపు నాయకులు కావాలనే తమ క్రెడిట్ కోసం ప్రియాంక వద్దకూ ఆ ఇద్దరిని తీసుకెళ్లారట. ఈ ఇద్దరి చేరిక సందర్భంగా ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో రేవంత్ వ్యతిరేక వర్గీయులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదట. పొంగులేటి, జూపల్లి చేరికలో రేవంత్‌రెడ్డి ప్రమేయం కంటే తమ కృషే ఎక్కువుందని చెప్పుకొనేందుకు సీనియర్ నేతలు మధుయాష్కీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెగ బిల్డప్ ఇచ్చారని రేవంత్‌రెడ్డి వర్గీయులు వాపోతున్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**మంత్రాలయం**



మండలపరిధిలో వి తిమ్మాపురం గ్రామంలో గ్రామస్తులు ఐక్యమత్యంతో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జానయ్య మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన ఎస్సీ కమిషన్ మెంబర్ బసవరాజు ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగమల్లెల గ్రూప్ అధినేత ఆల్ ఫ్రైడ్ రాజ్ఎమ్మిగనూరు పట్టణం మున్సిపల్ వైస్ చైర్మన్ కదిరి కోట సునీల్ మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మత్తు సుమల మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణలో పాల్గొన్నడం మైనదిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం ఐక్యమత్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని సామాజిక న్యాయం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆదర్శవంతులుగా తీసుకొని చట్టాలపై అవగాహన తో పోరాడాలని దళితుల అభివృద్ధి కోసం నిరంతరం రాజ్యాంగంపై అవగాహన కలిగి ప్రజాస్వామ్యంలో ఉద్యమించాలని హక్కుల కోసం పోరాడి విద్య వైద్యం ఉద్యోగ ఆర్థిక సంక్షేమ పరిశ్రమ రాజకీయ రంగాల్లో సామాజిక న్యాయమే లక్ష్యంగా పోరాడాలని తెలుపుతూ డిమాండ్ చేయడమైనది.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ మంత్రాలయం తాసిల్దార్ ఎంపీడీవో సిఐ ఎస్ఐ ఆర్ ఐ వి ఆర్ ఓ పంచాయతీ కార్యదర్శి వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అదనపు కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా లోకేష్ కుమార్

తెలంగాణలో మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటినుంచే కసరత్తు మొదలుపెట్టింది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తోంది. అందులో భాగంగా తాజాగా సీఈసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అదనపు కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా (అడిషనల్ సీఈఓ) జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ను నియమించింది. ఈ మేరకు దీనికి సంబంధించి తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన వచ్చింది .అలాగే రవి కిరణ్ స్థానంలో తెలంగాణ జాయింట్ సీఈఓగా మరో సీనియర్ ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రవి కిరణ్ దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో.. సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈ నియామకాలకు సంబంధించి ఉత్తర్వులు పంపించారు. లోకేష్ కుమార్ ప్రస్తుతం జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఆయనను అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియమించారు.తెలంగాణ ఎన్నికల ప్రక్రియను ఇప్పటికే సీఈసీ వేగవంతం చేసింది. ఇటీవల ప్రత్యేక అధికారుల బృందం హైదరాబాద్ పర్యటనకు వచ్చింది. అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు డీజీపీ అంజనీ కుమార్‌తో భేటీ అయ్యారు. దాదాపు మూడు రోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ఓటర్ తుది జాబితా తయారీ, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అక్టోబర్ 5లోపు తుది జాబితాను ప్రకటించనుండగా.. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముందని చెబుతున్నారు.అక్టోబర్ 5–15 తేదీల మధ్య ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముందని, నవంబర్‌లో నోటిఫికేషన్ వస్తుందని అంటున్నారు. డిసెంబర్‌లో పోలింగ్ జరుపుతారని, అదే నెలలో కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కొద్దిరోజులు మాత్రమే సమయం ఉండటంతో పార్టీలు కూడా ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళుతూ అనే హామీలు ప్రకటిస్తున్నాయి. బీఆర్ఎస్ మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తుండగా.. ఈ సారైనా గెలవాలని కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఇక బీజేపీ కూడా బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని చూస్తోంది. దీంతో రానున్న తెలంగాణ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పేలా లేదని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అనంతపురం బస్సు యాత్రకు బ్రేక్

**అనంతపురం:**





ముందుగానే మేనిఫెస్టో ప్రకటించి ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీకి జిల్లాల్లో విబేధాలు సమస్యలుగా మారుతున్నాయి. అనంతపురం జిల్లాలో నేతల మధ్య సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. బస్సుయాత్రలను కూడా క్యాన్సిల్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దంతో జిల్లాలో కొనసాగుతున్న వివాదాలపై టిడిపి అధిష్టానం సీరియస్‌గా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. గొడవలు జరుగుతున్న నియోజకవర్గాల్లోని నేతలను త్వరలో అమరావతికి పిలిపించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23వ తేదీన భవిష్యత్తుకు బస్సుయాత్ర ప్రారంభమైంది. ప్రారంభమైనప్పటి నుంచి కొన్ని నియోజకవర్గాల్లో పార్టీలోని అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జరుగుతున్న పరిణామాలు చర్చనీయాంశమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ, కళ్యాణదుర్గం, మడకశిర, శింగనమల నియోజకవర్గాల్లో విభేదాలు ఎక్కువ య్యాయి. పెనుకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో బస్సుయాత్ర పూర్తయ్యిం ది. ఈ రెండు చోట్ల కూడా నాయకులు బాహాటంగానే ఘర్షణకు దిగి కొట్టుకు న్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వర నాయుడులు రెండు గ్రూపులుగా విడిపోయి కొట్టుకున్నారు. జిల్లా నేతల ముందే ఇవి జరుగుతున్నా వాటిని ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నంగాని, నిలువ రించే చర్యలుగాని చేపట్టలేక పోయారు. మడకశిర నియోజకవర్గంలో బస్సుయాత్ర నే రద్దు చేశారు. ఇక శింగనమల నియోజకవర్గంలో ఇంకా యాత్ర జరగాల్సి ఉంది. ఇక్కడ ఏమి జరుగుతుందోనని చర్చ ఆ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. అంతకుమునుపు లోకేశ్ పాదయాత్ర సమయంలోనే నాయకుల మధ్య విభేదాలు పొడచూపిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ యాత్రలో ఏమి జరుగుతుందోనన్న గుబులు ఆ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. ఇలా విభేదాలు రచ్చకెక్కుతుండటంతో అధిష్టానం దృష్టి సారించింది. ఈ నియోజకవర్గాల్లోని నాయకులతోపాటు, ముఖ్య నాయకులతో వచ్చే వారంలో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసింది. విభేదాలతో రచ్చకెక్కుతున్న నేతలకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి అధినాయకుడు చంద్రబాబునాయుడు క్లాస్ పీకనున్నట్టు సమాచారం. పార్టీ ప్రతిపక్షంలో ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ నేతల తీరులో మార్పు రాకపోవడంపై ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. ఇదివరకే అనేక మార్లు నేతలకు సర్దిజెప్పే ప్రయ త్నాలు చేసినా ఫలితం లేకపోవ డంతో ఈసారి జరిగే సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు చేస్తారన్నది పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఎన్నికలు కొన్ని నెలల్లో ఉన్న సమయంలో ఇప్పటికైనా అందరినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్లాల్సిన సమయంలో ఇదేతీరున కొనసాగడం పార్టీ క్షేత్ర స్థాయి నేతల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. అధిష్టానం సీరియస్ గా దృష్టి సారించి వీటిని ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా చర్యలు తీసుకో వాలని ఆ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# వైకాపా కు రోజులు దగ్గరపడ్డాయి

**భీమవరం**

ఉభయగోదావరి జిల్లాల్లో జనసేనాని వారాహీ యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. జూన్ 14 నుంచి 30 వ తేదీ వరకు ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈనెల 30 వ తేదీన భీమవరంలో జరిగే భారీ బహిరంగ సభతో వారాహి విజయయాత్ర ముగుస్తుంది. ఈ ముగింపు సభకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నది జనసేన పార్టీ. ఇక ఇదిలా ఉంటే, ఈరోజు కురుపంలో జగనన్న అమ్మఒడి పథకం కింద నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ప్రతిపక్షాలపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా జనసేన పార్టీపైన, జనసేనాని పవన్ కళ్యాణ్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఊనకం వచ్చిన వాడిలా ఊగిపోతాడని, ఆయనలా వివాహ వ్యవస్థను అపహాస్యం చేయలేమని, ఆ పేటెంట్ హక్కులన్నీ ఆయనకే సొంతమని అన్నారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై జనసేన పీఏసీ చైర్మన్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీకి ఎక్స్పైరీ డేట్ దగ్గరపడిందని, 2024 తరువాత ఆ పార్టీ అధికారంలో ఉండబోదని అన్నారు.

# ఆస్కార్ కమిటీలో ఆర్‌ఆర్ ఆర్ టీమ్




ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డులు ప్రదానం చేసే 'ద అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' 398 మందికి కొత్తగా ఆస్కార్ కమిటీలో సభ్యత్వం కల్పించింది. భారతీయ సినిమా ప్రేక్షకులకు, మరీ ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణమైన అంశం ఏమిటి? అంటే... అందులో 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందం నుంచి ఆరుగురు ఉన్నారు'ఆర్ఆర్ఆర్ : రౌద్రం రణం రుధిరం' సినిమాలోని 'నాటు నాటు...' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించిన సంగతి మనకు తెలుసు. ఆ పాటలో స్టెప్పులు వేసిన, ప్రేక్షకులను అలరించిన హీరోలు యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పాటు సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, గేయ రచయిత చంద్రబోస్, ఛాయాగ్రాహకుడు కె. సెంథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్... ఈ ఆరుగురికి ఆస్కార్ కమిటీలో చోటు కల్పించింది.సంగీతం విభాగంలో కీరవాణి, చంద్రబోస్... ఛాయాగ్రాహకుల విభాగంలో సెంథిల్... ప్రొడక్షన్ డిజైనర్ సెక్షన్లో సిరిల్... యాక్టర్స్ విభాగంలో చరణ్, ఎన్టీఆర్ ఉన్నారు. ఆస్కార్ అందుకున్న తొలి తెలుగు పాటగా, ఆ మాటకు వస్తే భారతీయ సినిమా పాటగా 'నాటు నాటు' నిలిచింది. దాంతో అభిమానులు, భారతీయ ప్రేక్షకులు కాలర్ ఎగరేశారు. ఇప్పుడు ఆస్కార్ కమిటీలో 'ఆర్ఆర్ఆర్' బృందానికి చోటు దక్కడంతో మరోసారి కాలర్ ఎగరేస్తున్నారు. శ్రీలంక సివిల్ వార్ నేపథ్యంలో తెరకెక్కించిన 'కణ్ణాతిల్ ముత్తమిట్టాల్' (తెలుగులో 'అమృత'గా విడుదలైంది), తమిళనాడు మాజీ ముఖ్యమంత్రులు ఎంజీ రామచంద్రన్, ఎం కరుణానిధి, జయలలిత జీవితాల స్ఫూర్తితో తెరకెక్కించిన 'ఇరువర్' (తెలుగులో 'ఇద్దరు'గా విడుదలైంది) సినిమాలకు గాను ప్రముఖ దర్శకుడు మణిరత్నానికి కూడా ఆస్కార్ కమిటీ ఆహ్వానం పలికింది. ఆస్కార్ అవార్డులకు ఉత్తమ డాక్యుమెంటరీ విభాగంలో నామినేట్ అయిన 'ఆల్ దట్ బ్రీత్స్' దర్శకుడు షౌనక్ సేన్ సైతం ఆహ్వానం అందుకున్నారు. 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందం నుంచి ఆరుగురికి ఆస్కార్ కమిటీ నుంచి ఆహ్వానాలు రావడంతో తెలుగు ప్రేక్షకులు, సినిమా ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే... ఒక్క విషయంలో మాత్రం చిన్న అసంతృప్తి ఉంది. 'ఆర్ఆర్ఆర్'కు కర్త, కర్మ, క్రియ... ఆ సినిమా కెప్టెన్, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళికి కూడా ఆస్కార్ కమిటీ నుంచి ఆహ్వానం అందితే బావుండేదని అభిప్రాయ పడుతున్నారు. రాజమౌళికి ఆహ్వానం రాకపోయినా సరే... ఆరుగురికి రావడం వెనుక ఆయన కృషిని మరువకూడదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆస్కార్ కమిటీలో పది వేల మందికి పైగా సభ్యులు ఉన్నారు. కొత్తగా ఆహ్వానాలు అందుకున్న వారందరూ చేరితే ఆ సంఖ్య 10,817కి చేరుతుంది. అందులో ఓటింగ్ వేసే హక్కు 9,375 మందికి మాత్రమే ఉంటుంది. వచ్చే ఏడాది 96వ ఆస్కార్ అవార్డు వేడుక మార్చి 10న నిర్వహించనున్నారు.

# స్లమ్ డాగ్ హస్బెండ్ ట్రైలర్ విడుదల



పిట్ట కథ సినిమాతో తెరంగేట్రం చేసిన యువ నటుడు సంజయ్ రావ్ "స్లమ్ డాగ్ హస్బెండ్" అనే కొత్త సినిమాతో రాబోతున్నాడు. ఈ హీరో నటించిన పిట్ట కథ సినిమా వైవిధ్యమైన థ్రిల్లర్ గా వచ్చి అప్పట్లో అందరిని ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రాబోతున్న ఈ చిత్రం కూడా వైవిధ్యమైన కామెడీ ఎంటర్టైనింగ్ కథతో రాబోతోంది అని ఈ సినిమా ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది.

స్లమ్ ఏరియాలో ఉండే ఒక అమ్మాయి,అబ్బాయి, పెళ్లి కోసం తాపత్రయం పడే సీన్లతో ట్రైలర్ స్టార్ట్ కాగా, ఆ తరువాత ఈ ట్రైలర్ మొత్తం చాలా డిఫరెంట్ గా కొనసాగింది. ఆ అమ్మాయి అబ్బాయి పెళ్లి చేసుకోవాలి అంటే ఆ అబ్బాయికి ఒక గండం ఉందడంతో తాను ఆ కారణం వల్ల మొదటిగా కుక్కని పెళ్లి చేసుకోవడం, ఇక కుక్కని పెళ్లి చేసుకున్నాక ఆ గంధం గట్టెక్కింది అనే నమ్మకంతో హీరోయిన్ ని పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు కోర్టులో మొదటి భార్య (కుక్క) బతికి ఉండగా రెండో భార్యని ఎలా చేసుకుంటారు అని కేసు పెట్టడంతో ఈ ట్రైలర్ మరింత ఆసక్తిగా మారింది. ఇక ఈ ట్రైలర్ చూశాక ప్రేక్షకులకు ఇది వింతగా అనిపియ్యదమే కాకుండా ఎక్సైట్మెంట్ ని కూడా పెంచేయడం ఖాయం. ముఖ్యంగా ట్రైలర్ మొత్తం మంచి కామెడీ తో కూడి, ఆద్యాంతం ఈ సినిమా ప్రేక్షకులను చూసినంత సేపు నవ్విస్తూ ఉంటుంది అనే క్లారిటీ ఇచ్చేసింది. అంతేకాదు ఈ ట్రైలర్ లో బ్రహ్మాజీ, సప్తగిరి అలానే ఆలీ లాంటి వాళ్ళు మంచి కామెడీని పండించారు.

సరైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ స్లమ్ డాగ్ హస్బెండ్ సినిమాకి ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించగా, మైక్ మూవీస్ బ్యానర్ పై అప్పి రెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇక సినిమా మేకర్స్ త్వరలోనే త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించబోతున్నారు.

తారాగణం & సిబ్బంది

నటీనటులు:: సంజయ్ రావ్, ప్రణవి మానుకొండ, బ్రహ్మాజీ, సప్తగిరి, రఘు కారుమంచి, యాదమ్మ రాజు, సునీల్

# రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన 'బేబీ' సినిమా మేకర్స్




ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య లు కలిసి నటించిన మూవీ బేబీ.కలర్ ఫోటో లాంటి నేషనల్ అవార్డ్ సినిమాను ప్రొడ్యూస్ చేసిన సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా చేస్తున్నారు. ఇక ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ నుంచి విడుదలైన టీజర్ మరియు సాంగ్స్ ఇప్పటికే సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి మొదటి వీడియో గ్లిమ్స్ వచ్చిన దగ్గరి నుంచే ఈ చిత్రం పైన ప్రేక్షకులందరికీ ఆసక్తి నెలకొంది. ఇక ఆ తర్వాత వచ్చిన ప్రతి సాంగ్ తెలుగు సినీ ప్రియులను బాగా ఆకట్టుకుంటూ వచ్చింది. దీంతో ఈ చిత్రంపై ఎక్స్పెక్టేషన్స్ రెట్టింపు అవ్వ సాగాయి.

ఇక ఇప్పుడు ఆనంద్ దేవరకొండ తో విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రలు పోషించిన ఈ 'బేబీ' మూవీ విడుదలకు సిద్ధమైపోయింది. ఈ సినిమా జూలై 14న విడుదల కానుంది. ఇదే విషయాన్ని ప్రసాద్ ఐ-మాక్స్ దగ్గర దాదాపు 70 అడుగుల విడుదల తేదీ పోస్టర్ తో ప్రకటించారు ఈ సినిమా యూనిట్. ఈ చిత్రం టీజర్ మరియు సాంగ్స్ లాగానే కొత్త పోస్టర్ డిఫరెంట్ గా, సినీ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంది.

ఈ విడుదల తేదీ పోస్టర్ లాంచ్ కి ఆనంద్ దేవరకొండ,విరాజ్ అశ్విన్ ,వైష్ణవి చైతన్యలతో పాటు ఈ చిత్ర దర్శకుడు సాయి రాజేష్ అలానే ఈ సినిమా నిర్మాత ఎస్ కే ఎన్, కో ప్రొడ్యూసర్ ధీరజ్ అటెండ్ అయ్యారు. ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ తో అందరికీ నచ్చే అంశాలతో జూలై 14న ప్రేక్షుకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపింది టీమ్.యితే విడుదల తేదీ దగ్గర పడుతూ ఉండడంతో, ఈ చిత్ర యూనిట్ ఈ సినిమా ట్రైలర్ ని వచ్చే వారంలో విడుదల చేయనున్నట్టు, అలానే ఈ చిత్ర ప్రమోషన్ని ఇక జోరుగా కొనసాగించనున్నట్లు తెలుస్తోంది.

కాగా ఈ చిత్రాన్ని సాయిరాజేశ్ డైరెక్ట్ చేశారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఎస్‌కేఎన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకి ఎడిటింగ్ : విప్లవ్ నైషధం, సినిమాటోగ్రఫీ : ఎమ్ఎన్ బాల్ రెడ్డి అందిస్తున్నారు.

# ఆకట్టుకుంటోన్న 'శ్రీరంగనీతులు' ఫస్ట్‌లుక్ పోస్టర్



సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. ఇటీవల విడుదలైన టైటిల్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ రాగా ఈ రోజు (జూన్ 29)తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్.సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మలతో కూడిన ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై మరింత ఇంట్రస్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని రాధావి ఎంటర్టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకుడిగా పరిచయ మవుతున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా నిర్మాణాం తర కార్యక్రమాలు జరుపుకుం టోంది. అతి త్వరలో ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో రిలీజ్ చేయనున్నారు మేకర్స్.'అర్జున్ రెడ్డి ' ఫేమ్ హర్ష వర్ధన్ రామేశ్వర్, 'సేవ్ ది టైగర్స్' ఫేమ్ అజయ్ అర్నాడ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టిజో టామి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో కనిపించనున్నారు.

నటీనటులు: సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్, శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్,సీవిఎల్ నరసింహా రావు తదితరులు..

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950